Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 141 విశాఖపట్నం, 13 మార్చి 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## దివ్యాంగులు అందరితో సమానంగా ఎదగాలి





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం, దాతృత్వ సంస్థలు కల్పించిన అవకాశాలను వినియోగించుకొని దివ్యాంగులు సమాజంలో అందరితో సమానంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ( ఐఓసీఎల్ ) సహకారంతో సి.ఎస్.ఆర్ పనులలో భాగంగా దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు , వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారికి ఐఓసీఎల్ సిబ్బందితో కలిసి అందజేశారు. సుమారు రూ. 42 లక్షల విలువైన యాభై మోటరైజ్డ్ వాహనాలు, 200 వీల్ చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఐదు నెలల కాలంలో ఐఓసీఎల్ సహకారంతో సుమారు కోటి రూపాయల సి.ఎస్.ఆర్ నిధులతో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. సి.ఎస్.ఆర్ క్రింద దివ్యాంగులకు సహకారం

(మిగతా 2లో)

## నా జీవితం రైల్వేట్రాక్‌లపై మొదలైంది

### 85వేలకోట్ల రైల్వే ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు 10 కొత్త వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్ల ప్రారంభోత్సవంతో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నేడు మొత్తం 85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పలు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు.

అహ్మదాబాద్లోని డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ఆపరేషన్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన తర్వాత గుజరాత్ లోని అహ్మదాబాద్ సబర్మతి ప్రాంతం నుండి నరేంద్ర మోడీ ఈ ప్రాజెక్టులను ప్రారంభించారు. వర్చువల్ గా పలు రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రైల్వేలు కొత్త

(మిగతా 2లో)

## నేను భీమవరంలో గెలిచి ఉంటేనా...!: పవన్ కల్యాణ్



భీమవరం మాజీ శాసనసభ్యుడు పులపర్తి ఆంజనేయులు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తనకు యుద్ధం చేయడమే తెలుసని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో తాను ప్రచారం చేస్తుంటే కొందరు నేతలు వచ్చి.. వారిని తిట్టొద్దు, వీరిని తిట్టొద్దు, వాళ్ల నా బంధువులు అని అడ్డుకున్నారని వెల్లడించారు. రాజకీయాలు అన్న తర్వాత బంధుత్వాలేవీ ఉండవని... నా వర్గమా, ప్రత్యర్థి వర్గమా అని మాత్రమే చూడాల్సి ఉంటుందని పవన్ అభిప్రాయపడ్డారు. అయితే, తనను అడ్డుకున్న నేతలు ఇప్పుడు పార్టీలో లేరని అన్నారు.

పొత్తులో భాగంగా తాము కొన్ని సీట్లలోనే పోటీ చేస్తున్నామని, దాంతో చాలామంది ఇంత తక్కువ సీట్లలో పోటీ చేస్తున్నారా అంటున్నారని పవన్ వెల్లడించారు. 2019 ఎన్నికల్లో కనీసం తన ఒక్కడ్ని గెలిపించినా, మరిన్ని సీట్లు డిమాండ్ చేయగల స్థితిలో ఉండేవాళ్లమని, ఇప్పుడిలా తక్కువ సీట్లలో పోటీ చేయాల్సిన పరిస్థితి ఉండేది కాదని వివరించారు. గతంలో చేసిన తప్పులు మనల్ని వెంటాడతాయని, దానికి పరిహారం ఇది అని తెలిపారు.

అయితే, 2019లో ఓడిన వ్యక్తి ఇవాళ అసాధ్యమనుకున్న పొత్తును సాధ్యం చేయడంలో కీలకపాత్ర పోషించాడని తన గురించి చెప్పుకున్నారు. ప్రజలు తనకు ఇచ్చిన ప్రేమ, బలం వల్లనే ఇది సాధ్యమైందని వినమ్రంగా తెలిపారు.

**జగన్ ను రాష్ట్రం నుంచి, గ్రంథి శ్రీనివాస్ ను భీమవరం నుంచి తరిమేయాలి**

భీమవరం కుబేరులు నివసించే నగరం. కానీ ఇప్పుడా నగరం ఒక వీధి రౌడీ కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఆ వ్యక్తి చాలామంది నేతలకు బంధువు. ఎవరైనా సరే, తప్పు చేస్తున్నప్పుడు అడ్డుకోవాలి కదా! ఎందుకు అతడ్ని అడ్డుకోవడంలేదు. జగన్ ను రాష్ట్రం నుంచి, గ్రంథి శ్రీనివాస్ ను భీమవరం నుంచి తరిమేయాలి. ఒక వీధి రౌడీని గెలిపిస్తే... రోడ్డు పక్కన సోడా బండ్లు పెట్టుకునే వారిని కూడా బెదిరించే స్థాయికి వచ్చాడు. భీమవరం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అతడు కాపు వర్గానికి చెందినవాడైతే అయ్యుండొచ్చు... సరైన వ్యక్తి కాకపోతే అతడిని ఓడించాల్సిందే.

**సిద్ధం అంటున్న జగన్ కు యుద్ధం ఇస్తాం**

జగన్ సిద్ధం సిద్ధం అంటున్నాడు. ఆయనకు యుద్ధం ఇస్తాం. యుద్ధం తాలూకు అంతిమ లక్ష్యం ప్రభుత్వ మార్పు. వచ్చే ఎన్నికల్లో భీమవరం జలగ సహా జగన్ తాలూకు జలగలను

(మిగతా 2లో)



ఒక శాస్త్రీయ పరిశోధనలో తేలిన విషయం ఏంటంటే...
"ఓం" అనే శబ్దంతో శరీరంలో కొన్ని భాగాలు మాత్రమే స్పందిస్తాయి కానీ..
"ఏవండి" అనే భార్య పిలిచే శబ్దానికి శరీరంలో
అన్ని భాగాలు స్పందిచడమే కాకుండా పరుగులు పెడతాయని తేలింది..

## ఎకో-వైజాగ్ నేపథ్యంలో పెయింట్ మై స్ట్రీట్ ఛాలెంజ్ కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎకో వైజాగ్ పర్యావరణ హిత నగరంగా తీర్చి దిద్దేందుకు కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగరాన్ని ప్రజల అవగాహన కొరకై ప్రతి వార్డు లో "పెయింట్ మై స్ట్రీట్" ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జివిఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సిరిపురం జంక్షన్ ఆలిండియా రేడియో స్టేషన్ సమీపంలో "పెయింట్ మై స్ట్రీట్" ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ ఎకో-వైజాగ్ అంశాలైన ఎకో-క్లీన్, ఎకో-గ్రీన్, ఎకో-బ్లూ, ఎకో-జీరో ప్లాస్టిక్, ఎకో-జీరో పొల్యూషన్ అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రేంజర్ ఫోర్స్ ఎన్జీవో సౌజన్యంతో, ఫ్లూయెంట్ గ్రిడ్ సహకారంతో "పెయింట్ మై స్ట్రీట్" ఛాలెంజ్ కార్యక్రమాన్ని మొదటి విడతగా 2500 చ.అడుగుల గోడలపై సందేశాత్మకమైన చిత్రాలతో కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం నగరంలో గల ప్రతి వార్డులో నిర్వహించడం

(మిగతా 2లో)

## ఎకనామిక్ పవర్‌హౌస్‌గా విశాఖ నగరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎకానామిక్ పవర్‌హౌస్‌గా విశాఖ నగరం నిలుస్తుందని ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన విజన్ విశాఖ సదస్సును ఆయన అతిథులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ప్రగతిలో యువత పాత్ర ఎంతో కీలకంగా నిలుస్తుందన్నారు. విశాఖలో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభుత్వ రంగ పెట్టుబడులు, సంస్థల ఏర్పాటు అయ్యాయన్నారు. ప్రాథమిక మౌళిక వసతులు, సదుపాయాలు సైతం ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. ఇటువంటి నగరాన్ని మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సైతం ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. సిలికాన్ వ్యాలీ ఏర్పడటానికి స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ కారణమని, అదే విధంగా విశాఖ ఆర్థిక రాజధానిగా నిలవడానికి ఏయూ తనవంతు సహకారం, కృషి చేస్తుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, మూలపేట పోర్టు ఏర్పాటు, గ్రీన్ హైడ్రోజన్ వంటివి నిర్మాణం, ఆదానీ డేటా సెంటర్

(మిగతా 2లో)




## (మొదటి పేజీ తరువాయిలు)

### దివ్యాంగులు అందరితో సమానంగా ఎదగాలి

అందించాలని ఐఓసీఎల్ సంస్థను కోరడమైనదని, దానికి వారు స్పందించి సేవలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులు తమ దైనందిన జీవితంలో ప్రతిరోజూ పనులను సులభంగా చేసుకొనుటకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ వాహనాలకు సంబంధించిన నిర్వహణ బాధ్యత సంబంధిత సంస్థ ఒక సంవత్సరం పాటు నిర్వహిస్తుందని అన్నారు. ఈ వాహనాలను వినియోగించుకొని దివ్యాంగులు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఐఓసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి సుధాకర్ మాట్లాడుతూ ఐఓసీఎల్ సంస్థ ద్వారా ప్రజలకు ఆయిల్, గ్యాస్ వంటి నిత్యవసర వస్తువుల సరఫరా చేస్తున్నామని , అదేవిధంగా ఇంటింటికి గ్యాస్ సరఫరా కార్యక్రమం అతి త్వరలోనే అందరికీ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ విశాఖపట్నం వారు సిఎస్ఆర్ నిధులతో దివ్యాంగులకు తోడ్పాటు అందించాలని కోరారని, అందులో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంస్థ సహాయ సంచాలకులు మాధవి, ఐఓసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి సుధాకర్ , జనరల్ మేనేజర్ జి.సత్యనారాయణ , డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### నా జీవితం రైల్వేట్రాక్‌లపై మొదలైంది: 85వేలకోట్ల రైల్వే ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ!

చరిత్ర సృష్టించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ల వల్ల దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

తమకు ఎలాంటి సదుపాయాలు కావాలో ఎలాంటి రైళ్ళు కావాలో దేశ యువత నిర్ణయిస్తుందని చెప్పారు. రైల్వేల ప్రగతి వేగాన్ని తగ్గనివ్వబోమని ప్రధాని స్పష్టం చేశారు. రైల్వేలను నిరంతరం ఆధునీకరించటానికి, విస్తరించటానికి, నూరు శాతం విద్యుదీకరణకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. రైల్వేల ఆధునీకరణ వల్ల మేడ్ ఇన్ ఇండియా కు సానుకూల వాతావరణం ఏర్పాడుతోందని వివరించారు. ప్రజల అభీష్టం మేరకు వందే భారత్ రూట్లను విస్తరిస్తున్నట్లు చెప్పారు.

లోక్సభ ఎన్నికలకు ముందు భారీగా రైల్వే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోడీ మాట్లాడుతూ తమ ప్రభుత్వం దేశాన్ని నిర్మించాలని లక్ష్యంతో ఉందని, అందులో భాగంగానే అభివృద్ధి పనులు చేపడుతుందని పేర్కొన్నారు. కొంతమంది గెలవడం కోసమే అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెబుతున్నారని, అది కరెక్ట్ కాదన్నారు.

గత పదేళ్లలో తమ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలు చేసిన దానికంటే 6 రెట్లు ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేసిందని ప్రధాని మోడీ తెలిపారు. 2022లో కేవలం రెండు నెలల వ్యవధిలో మేము 11 లక్షల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించామని, అనేక శంకుస్థాపన కార్యక్రమాలు చేశామని మోడీ తెలిపారు.

ఈ సందర్భంగా మోడీ తన జీవితం రైల్వే ట్రాక్ ల పైన ప్రారంభమైందని తన గతాన్ని గుర్తు చేసుకున్నారు. మన రైల్వేలు ఎంత అద్వానంగా ఉండేవో నాకు తెలుసని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. అంతేకాదు రైల్వే బడ్జెట్ ను ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం ఆపివేసి, దానిని కూడా కేంద్ర బడ్జెట్ లో చేర్చామని మోడీ వెల్లడించారు. ఇలా చేయడం వల్ల ప్రభుత్వ సొమ్మును రైల్వేల అభివృద్ధికి వినియోగించవచ్చునని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

### నేను భీమవరంలో గెలిచి ఉంటేనా...!: పవన్ కల్యాణ్

తీసిపారేస్తాం. ఈసారి ఎన్నికల్లో కూటమి గెలవాలి. నేను తక్కువ సీట్లు తీసుకున్నాను అనుకోవద్దు. 175 స్థానాల్లో పోటీ చేస్తున్నవారందరూ మనవాళ్లే అనుకోండి... జనసేన, టీడీపీ, బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి.

**నేను భీమవరంలో స్థలం కొనుక్కుంటాను**

భీమవరంలో ఎంతో మంది సంపన్నులు ఉన్నారు. కానీ ఒక వీధి రౌడీకి భయపడుతున్నారు. భీమవరంలో నాకు స్థలం అమ్మడానికి వచ్చిన వ్యక్తిని బెదిరించారు. నాకే స్థలం ఇవ్వడానికి భయపడుతున్నారంటే, అక్కడ రౌడీయిజం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

భీమవరంలో జనసేన పార్టీకి స్థలం చూడమని పులపర్తి అంజనేయులు గారిని కోరుతున్నాను. నేను స్థలం కొనుక్కుని పార్టీ ఆఫీసు ఏర్పాటు చేస్తాను. నివాసం కూడా ఉంటాను. ఈసారి భీమవరం సీట్ ను జనసేన పార్టీ కొట్టి తీరాల్సిందే. అవతలి వాళ్లు ఎన్ని కోట్లయినా కుమ్మరించనీ... భీమవరంలో జనసేన జెండా ఎగరాలి.

2019లో పులపర్తి ప్రత్యర్థి పార్టీలో ఉన్నారు. ఆయన వేరే పార్టీలో ఉన్నప్పటికీ భీమవరంలో నేను ఓడిపోగానే నాకంటే ఆయనే ఎక్కువగా బాధపడ్డారు. మీరు పోటీ చేస్తారని ముందే తెలిసి ఉంటే నేను బరిలోకే దిగేవాడ్ని కాదని ఆయన చెప్పారు.

**నా వ్యూహం నాకుంది!**

ఎన్నికల వ్యూహం నాకు వదిలేయండి... నేను చూసుకుంటాను. వాళ్ల వ్యూహం సినిమా మాత్రమే తీస్తారు... నేను వ్యూహం రూపొందించగలను. నా వ్యూహం రాష్ట్రంపై, దేశంపై ఉంటుంది.

### ఎకో-వైజాగ్ నేపథ్యంలో పెయింట్ మై స్ట్రీట్ ఛాలెంజ్ కార్యక్రమం

జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, యువత, పిల్లలు సుమారు 200 మంది స్వచ్ఛందంగా పాల్గొనగా వీరికి ఆంధ్ర యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ విభాగం విద్యార్థులు మెంటర్లుగా వ్యవహరించారని తెలిపారు.

విశాఖ నగరం ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చెందుతున్న నేపద్యంలో పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల్లో అవగాహనను కల్పించేందుకు ఈ "పెయింట్ మై స్ట్రీట్" ఛాలెంజ్ కార్యక్రమం సందేశాత్మకమైన చిత్రాలతో ఆకర్షణీయంగా రంగు రంగుల చిత్రాలను వేసి నగర ప్రజలకు పర్యావరణం పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చిత్రాలను వేసిన కళాకారులతో చిత్రాల యొక్క సందేశాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అదనపు కమిషనర్ స్వయంగా బ్రష్ పట్టి పర్యావరణ పరిరక్షణపై గీసిన సందేశాత్మకమైన చిత్రం పై "సేవ్ మెరైన్ క్రియేచర్స్" అనే వాక్యాన్ని రాశారు.

విశాఖ నగర ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు జివిఎంసి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ప్రతి వార్డులో ఎకో-వైజాగ్ కార్యక్రమంపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఆకర్షణీయమైన చిత్రాలను వేయడం ద్వారా విశాఖ నగరాన్ని పర్యావరణహితంగా, ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దవచ్చని, అందుకు ప్రజల భాగస్వామ్యమే ముఖ్య భూమిక అన్నారు.

నగర పౌరులు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని Eco-Vizag Paint My Street Challenge కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచిస్తూ, దశల వారీగా జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన ఔత్సాహికులు స్థానిక సచివాలయ కార్యాలయాలలో సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవలసిందిగా సూచించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసి రావు, నాల్గవ జోనల్ కమీషనర్ పివివిడి ప్రసాదరావు, యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి, యుఎన్ డిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరాజామని, ఫ్లూయెంట్ గ్రిడ్ వైస్ ప్రెసిడెంట్ విన్సన్ ఎస్ కె ఆడమ్స్, రవికాంత్ రెడ్డి, రేంజర్ ఫోర్సు ఎన్జీవో వ్యవస్థాపకులు ఎస్.నాగేంద్ర బాబు, సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎకనామిక్ పవర్‌హౌస్‌గా విశాఖ నగరం నిలుస్తుంది

ప్రాజెక్టు, ఎనిమిది లైన్ల గ్రోత్ కారిడార్ వంటివి నిర్మాణం జరగడం విశాఖ అభివృద్ధికి మరింత దోహదకారిగా నిలుస్తాయన్నారు. ఏయూలో విద్య, పరిశోధనతో పాటు యువతకు ఉపయుక్తంగా నిలచే స్టార్టప్ ఎకో సిస్టంని ఏర్పాటు చేసామని వీటిలో నేడు 174 సంస్థలు పనిచేస్తూ 2400 మందికి ఉపాధిని స్థానికంగా కల్పిస్తున్నాయన్నారు. ప్రతీ విద్యార్థి ఇటువంటి గ్రోత్ స్టోరీని క్రియేట్ చేసుకోవాలన్నారు. ఆశావాద దృక్పధం, ఫార్వార్డ్ థింకింగ్ కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. అనంతరం నువ్వు, నేను మన వైజాగ్ (యు మి అండ్ వైజాగ్) నినాదాన్ని, వీడియోను విడుదల చేశారు.

ఎన్ఆర్‌డిసి చైర్మన్ బి.కె సాహు మాట్లాడుతూ విశాఖలో అకడమిక్ కనెక్టివిటీ ఉందని, అతిపెద్ద ఎంఎస్ఎంఈ సెక్టార్, డిఫెన్స్ కారిడార్, పిఎస్‌యూలు విస్తృతంగా ఉన్నాయన్నారు. వైబ్రెంట్ ఎకో సిస్టం విశాఖలో ఉందన్నారు. అభివృద్ధికి అస్కారం ఉన్న నగరంగా విశాఖ నిలుస్తుందన్నారు. స్టూడెంట్ ట్రైబ్ సంస్థ వ్యవస్థాపకుడు సాయి చరణ్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు కీలకమాన్నరు. నేడు యువతలో రిస్క్ తీసుకునే తత్వం పెరిగిందన్నారు. ఎంటర్‌ప్యూనర్స్ పెరిగితేనే సంపదలో నిజమైన వృద్ధి సాధ్యపడుతుందన్నారు. విస్తృత ఉపాధిని సృష్టించగలమనే అంత: ప్రేరణ చాలా అవసరమన్నారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ అద్భుత నగరంగా నిలచే విశాఖ గురించి ప్రతీ వ్యక్తి మాట్లాడాలని సూచించారు. నగరం అభివృద్ధి ఏయూతో ముడిపడి ఉంటుందన్నారు. ప్రపంచ విశాఖవైపు అసక్తిగా చూస్తోందన్నారు. ఒకవైపు తీరం, మరొకవైపు కొండలు మధ్యలో సుందర నగరం విశాఖ ప్రత్యేకమన్నారు.

**పంచాంగం**

| | |
|---|---|
| | బుధవారం 13-03-2024 |
| | శోభకృత్ నామ సంవత్సరము |
| | ఉత్తరాయణం ,శిశిర ఋతువు |
| | మాఘ మాసం |
| తిథి | : శు. తదియ ఉ. 08.36 |
| నక్షత్రం | : అశ్వని రా. 11.13 |
| వర్జ్యం | : రా. 07.26 ల 08.56 |

### ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ కోసం ఇండియన్ ఆయిల్, ఎఫ్ ఐ ఎం భాగస్వామ్యం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ (ఏఆర్ఆర్సీ) కోసం అధికారిక ఫ్యూయల్ భాగస్వామ్యానికి ఎఫ్ ఐ ఎం (ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోసైక్లిస్మే), ఇండియన్ ఆయిల్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం మూడేళ్ల పాటు ఉంటుంది. ఏఆర్ఆర్సీ ఈవెంట్‌లలో 'స్టార్మ్ అల్టిమేట్ రేసింగ్ ఫ్యూయల్' కేటగిరీ 2 రేస్ ఇంధనాన్ని అందించనుంది. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ గుజరాత్ రిఫైనరీలో ఈ స్టార్మ్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇండియన్ ఆయిల్ విభిన్నమైన, ప్రతిష్టాత్మకమైన ఉత్పత్తి శ్రేణిలో ఒక ముఖ్యాంశమన్నారు. ఇందులో ఏపీ గ్యాస్ 100 ఎల్ఎల్, రిఫరెన్స్ ఇంధనాలు కూడా ఉన్నాయన్నారు. స్వయం విశ్వాసం (ఆత్మ నిర్భర్ భారత్), సాంకేతిక పురోగతికి భారతదేశం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ రంగంలో 'స్టార్మ్' రాక 'మేక్ ఇన్ ఇండియా' ను ప్రోత్సహించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందన్నారు. ఈ రేసు ఇంధనం ఎఫ్ ఐ ఎం నుంచి ఆమోదం పొందిందన్నారు. కఠినమైన అంతర్జాతీయ నిబంధనలకు కట్టుబడి ప్రత్యేక ఇంధనాలను ఉత్పత్తి చేయడంలో ఇండియన్ ఆయిల్ నైపుణ్యం ఎనలేనిదన్నారు.

స్టార్మ్ అల్టిమేట్ రేసింగ్ ఫ్యూయల్ అనేది ఎండ్యూరో, ట్రయల్, సర్క్యూట్ రేసింగ్, మోటోక్రాస్, సూపర్‌మోటో, క్రాస్ కంట్రీ, ఈ-బైక్, ట్రాక్ రేసింగ్‌లతో సహా వివిధ రేసింగ్ సర్క్యూట్‌ల కఠినమైన డిమాండ్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. ఈ ప్రత్యేక ఇంధనం ఎఫ్ ఐ


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

బుధవారం 13-03-2024

## కేంద్రప్రభుత్వ కార్మిక బీమా

ప్రభుత్వ ఉద్యోగులు తప్ప.
కూలీలతో పాటు అందరు అర్హులే.
తెల్ల రేషన్ కార్డు తప్పని సరి.
ఏడాదికి రూ 22 మాత్రమే.

5 సం రాలు ఒకేసారి చెల్లించాలి,కేవలం 110/-రూ.. మాత్రమే.

అవగాహన పెంచుకుందాం. అందరికీ తెలియజేయండి.

1) 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు.

2) ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన,ఇతరులైన ఇందులో చేరవచ్చు.

3) రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ జత చేయాలి.

4) బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి.

5) పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000/-రులు ఇన్సూరెన్స్

6.అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ.6,00000/-

7) ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ,,

8) ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/-రూ,,చొప్పున వచ్చే అవకాశం ఉంది.

9) 1 సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి

ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది.

ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ.చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు.అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ,, అన్నమాట

.. వెంటనే మీరు,మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు,బంధువు లందరిని చేర్పించండి.

.. ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి.

కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ఆఫీసర్) ఎంపీడీఓ/ ఎంఆర్ఓను సంప్రదించండి.

చివరగా ఒక్క మాట

ఈ పథకంలోకి చాలా మంది.....కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు.

అది కానే కాదు.తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే..

## అనకాపల్లి జిల్లా ఇరువాడ గెడ్డ స్థలం ఆక్రమణపై సమగ్ర విచారణ చేయాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం ఇరువాడ పంచాయితీలో సర్వే నెంబరు 103, 106లలో సుమారు 3 ఎకరాలు గెడ్డ పోరంబోకు భూమి ఆక్రమణకు గురైందని స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా రక్షించాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాం.

ఇటీవల కాలంలో ప్రభుత్వ స్థలాలు, గెడ్డ పోరంబోకు స్థలాలు, కొండలు ఆక్రమణకు గురవుతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన రెవెన్యు సిబ్బంది ఉదాసీనంగా వుండడం వలనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ప్రధానంగా అధికార పార్టీ పెద్దలే భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణాలు జరగడంతో చుట్టు ప్రక్కల వున్న భూముల విలువ పెరిగింది. దీనితో వైఎస్ఆర్సిపి నాయకులు, ల్యాండ్ మాఫీయా కుమ్మక్కై ఎలాంటి భూములన్కైనా ఆక్రమించుకుంటున్నారు. నేడు ఇరువాడలో ఇదే తంతు జరిగింది. స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదు. చివరికి తమరు వద్దే భూ ఆక్రమణపై నిరసన తెలియజేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ భూమి విలువ సుమారు 18కోట్లు వరకు వుంటుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఖరీదైన భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవెన్యు యంత్రాంగంపై వుంది.తమరు వెంటనే జోక్యం చేసుకొని ఇరువాడ పంచాయితీలో ఆక్రమణకు గురైన భూమిని పరిరక్షించాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# కొణతాలలకు పెరుగుతున్న గ్రాఫ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన టిడిపి బిజెపి అనకాపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి రామకృష్ణ గ్రాఫ్ పెరిగింది.. అభ్యర్థిగా ప్రకటించిన నాటికి నుండి ఇప్పటివరకు ఒకదాని వెంట ఒకటి అన్నీ కలిసి వస్తున్నాయి ..మూడు పార్టీల కలయిక విజయ తీరాల వైపు నడిపిస్తోంది. తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ కి ఉన్నపటిష్టమైన యంత్రాంగం జనసేన పార్టీకి 1000 ఏనుగుల బలాన్ని ఇచ్చింది.. నియోజకవర్గస్థాయిలో కొణతాల బలం మరింత పెంచింది.. పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయి.. అనేకమంది స్థానిక నేతలు కొణతాలలకు సంఘీభావం ప్రకటిస్తున్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ..నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ ..జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్... నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు తో పాటు అనేకమంది నేతలు కొణతాల విజయం కోసం పనిచేస్తున్నారు.. ఇప్పటికే వారి మద్దతును ప్రకటించారు.. పార్టీ విజయానికి తన కేడర్లను అప్రమత్తం చేశారు.. గ్రామస్థాయిలో కమిటీలుగా ఏర్పడి ఎన్నికల కు సిద్ధమవుతున్నారు.. అటు పవన్ కళ్యాణ్ తో పాటు చంద్రబాబు కూడాకొణతాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం.. ఆయన అనుభవాన్ని గుర్తించడంతో రాష్ట్రస్థాయి నేతగా ఆయన కు అనకాపల్లి ప్రజల్లో ఆదరణ పెరిగింది. గెలిస్తే మంత్రి అవుతారని ఒక ప్రచారం బలంగా సాగుతోంది. తాడేపల్లిగూడెం జండా సభ.. మంగళగిరిలో జరిగిన బీసీ జయహో సభలో కొణతాలలకు ఇచ్చిన ప్రాధాన్యత రాజకీయాల్లో ఆయన పాత్రను మరింత ఇనుమడింప చేసింది ...చంద్రబాబు పవన్ తర్వాత అటు అచ్చం నాయుడు ఇటు నాదెండ్ల మనోహర్ కు సమాంతరంగా కొణతాల కు తగిన గుర్తింపును ఇవ్వటం విశేషం. ఆ సన్నివేశం పతాకశీర్షకులను ఎక్కింది.. మరింత ఆదరణకు దారితీసింది.. కొణతాల గ్రాఫ్ ను ఒక్కసారిగా ఈ రెండు పరిణామాలు పెంచాయి.. జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ప్రభుత్వం రావడం ఖాయమని మంత్రిగా తగిన కీలక పదవి లభిస్తుందని చర్చ సర్వత్ర ఊపందుకుంది ..వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో కీలక బాధ్యతలు చేపట్టిన కొణతాల తన సమర్థతను చాటుకున్నారు. తిరిగి చంద్రబాబు పవన్ ఆయన సేవలను వినియోగించుకుంటారని భావన ప్రజల్లో వ్యక్తం అవుతుంది ..ఇది వైసీపీకి మైనస్ గా మారింది.. కొణతాల గెలిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందనే భావన వ్యక్తం అవుతుంది.. అనకాపల్లికి మంచి రోజులు వస్తాయనే చర్చ జరుగుతుంది. మెయిన్ రోడ్డు విస్తరణ 5 ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం 50,000 ఎకరాలకు సాగునీరు అందించే 11 ఆనకట్టల అభివృద్ధి వంటి ఎన్నో కీలకమైన పనులు ఆయన హయాంలోజరిగాయి. తిరిగి విజయం సాధిస్తే మరింత అభివృద్ధి ఖాయమని ప్రచారం సాగుతోంది .. కొణతాలతో పోలిస్తే వైసీపీ అభ్యర్థికి ఎటువంటి రాజకీయ అనుభవం లేదు కొణతాల అనుభవం ఎన్నికల్లో అవలీలగా విజయం సాధించేందుకు ఉపయోగ పడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు . నియోజకవర్గం ఆయనకు కొట్టిన పిండి.. ఏ గ్రామం ఏమిటి అనేది ఆయనకు తెలిసినంతగా మరెవరికి తెలియదు.. ప్రజాకర్షణ... నలుగురిని ఆకట్టుకునే తత్వం ... విద్యావేత్త గా గుర్తింపు.. వివాదాలకు అతీతంగా సాగిన రాజకీయ జీవితం ... అవినీతి అంటని నేపథ్యం ..సమయ స్ఫూర్తి.. రాష్ట్ర జాతీయ నేతలతో ఉన్న పరిచయాలు రామకృష్ణకు కలిసి వచ్చాయి.. అదే ఆయనకు గ్రాఫ్ ను పెంచిందనిఅనడంలో సందేహం లేదు.

# దేశంలో నరేంద్ర మోడీ గాలివీస్తుంది : కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశంలో నరేంద్ర మోడీ గాలి వీస్తోందని మాజీ మంత్రి అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు స్థానిక చదువుల వారి వీధిలో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం జనసేన టిడిపి బిజెపి కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరిగింది.. బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టడం ఖాయమైంది అన్నారు.. త్రివేణి సంఘములా రాష్ట్రంలో బిజెపి టిడిపి జనసేన పార్టీలు కలిసాయని అన్నారు త్రిమూర్తులగా మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలవడంతో రాష్ట్రంలో కూడా ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అన్నారు.. క్రమశిక్షణ కలిగిన పార్టీ బిజెపి అని కొనియాడారు.. మూడు పార్టీల కాంబినేషన్ గతంలోనే హిట్ అయిందని ఈసారి సూపర్ హిట్ కావడం ఖాయం అన్నారు వాజ్పేయితో పార్లమెంట్లో కలిసి పనిచేసిన అనుభవం ఉందన్నారు .తాను ఇష్టపడిన నాయకుల్లో పీవీ నరసింహారావు తర్వాత వాజ్పేయినే అత్యధికంగా ఇష్టపడినట్లు తెలిపారు.. చదువుకున్న రోజుల నుండి పార్టీ పట్ల మక్కువ కలిగిన వ్యక్తిని చెప్పారు. అయితే ఈసారి ఆ పార్టీతో కలిసి పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అరాచక పాలన కక్ష సాధింపులు దోపిడీ పాలనకు చమర గీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు .అందుకు మీ సంపూర్ణ సహకారం అవసరమన్నారు. సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్దాం అన్నారు. మరోసారి మూడు పార్టీలతో ఆత్మీయ సమావేశం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకుందామన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కొణతాల గెలుపు ఖాయం అన్నారు రాష్ట్రంలో మంత్రి కావటం పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి కావటం తధ్యం అన్నారు మోడీ ప్రధానమంత్రిగా ఆయన నాయకత్వంలో అందరం కలిసి పని చేద్దాం అన్నారు. అలాగే ద్వారపురెడ్డి పరమేశ్వరరావు డాక్టర్ గండి విక్రమ్ పొన్నగంటి అప్పారావు గంగుపామ్ నాగేశ్వరరావు కొణతాల అప్పలరాజు ప్రసంగించారు ..అలాగే ఉగ్గిన రమణమూర్తి గొంతున శ్రీనివాసరావు శ్రీరామదాసు గోవిందా గ ల్లా కొండలరావు పెద్ద ఎత్తున టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బీశెట్టి సత్యవతమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండాను అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేకును ఎంపీ సత్యవతి పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త , అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ 14 ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న పార్టీ శ్రేణులు ఎన్నికల అనంతరం విజయోత్సవ వేడుకలు జరుపుకోవాలని అందుకు ప్రతి కార్యకర్త పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసేందుకు అహర్నిశలో కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ , , అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ఎంపీపీ గొర్లి సూరిబాబు , కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు , అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ ,అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్ , కసింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ , పార్టీ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు, కే యం నాయుడు, వేగి త్రినాథ, ఏరువాక నారాయణరావు, డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహం, కార్పొరేటర్లు,వివిధ దేవాలయ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## కేఎన్‌వినీ సత్కరించిన జనసేన నేత కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సోదర సంక్షేమ సమితి వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయుడు కేఎన్వి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు, జనసేన నేత కొణతాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సత్యనారాయణ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ సోదర సంక్షేమ సమితి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కే ఎన్ వి సత్యనారాయణ క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి కొరకు తన వంతు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో సోదర సంక్షేమ సమితి వ్యవస్థాపకులు మనసున్న మనిషి కొణతాల పూర్ణచంద్రరావు సంస్థ అధ్యక్షులు జగన్మోహన్ రావు కార్యదర్శి సీతారాం బాబ్జి కోశాధికారి చంద్రశేఖర్ కేంద్రీయ విద్యాలయాల విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు రాపేటి నారాయణరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కేఎం నాయుడు , పూర్వపు విద్యాశాఖ మరియు ఉప విద్యాశాఖ అధికారిగా అత్యున్నత పదవులు పొందిన కె.వి గౌరీపతి , జాతీయ పవర్ లిఫ్టర్ కొణతాల అప్పలనాయుడు ప్రముఖ సంఘ సేవకులు, ఉపాధ్యాయుడు కోణతాల రాజేంద్రప్రసాద్, జాతీయ ఖో ఖో క్రీడాకారులు ఎంవి నాగేశ్వరరావు, కే జేసు,, కె ఎస్ ఎస్ ఎన్ ఆర్ ఎల్ అప్పారావు, ఆడారి నూకినాయుడు , బుద్ధ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ.పీసీసీ చీఫ్ షర్మిలను కలిసిన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ పాశర్ల ప్రసాద్



**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ను హైదరాబాద్ లో ఉన్న లోటస్ పాండ్ నివాసములో మంగళవారం అడివివరం మాజీ సర్పంచ్ మరియు శ్రీ సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు పాశర్ల ప్రసాద్ మరియు వారి సతీమణి మాజీ 72వ డివిజన్ కార్పొరేటర్, ఎక్స్ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి పాశర్ల వసంత కళ్యాణి కలిసారు. ఈ సందర్భంగా భేషరతుగా షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరుటకు సుముఖత వ్యక్తం చేస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా పాశర్ల దంపతులును ఆప్యాయంగా, అభిమానంగా పిసిసి అధ్యక్షులు షర్మిల ఆహ్వానించారు వీరితోపాటు షర్మిలను కలిసిన వారిలో విశాఖ జిల్లా అధ్యక్షులు గొంప గోవింద్. ఉన్నారు.

## ఆహార కల్తీ నియంత్రణకు తీసుకున్న చర్యలు వెల్లడిరచాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో ఆహార కల్తీ నియంత్రణకు, ఆర్టీఐ చట్టం అమలుకు తీసుకున్న చర్యలు తక్షణం వెల్లడించాలని ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త, పబ్లిక్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. రాష్ట్ర పబ్లిక్ హెల్త్ లేబ్స్, ఫుడ్ (హెల్త్) కమిషనర్, డ్కెరక్టరేట్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లేబ్స్, ఫుడ్ (హెల్త్) అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాలపై రాష్ట్ర సమాచార కమిషన్‌లో దాఖలైన రెండు అప్పీళ్లను మంగళవారం వర్చువల్ విధానంలో రాష్ట్ర సమాచార కమిషనర్ ఐలాపురం రాజా విచారించారు. ఆహార కల్తీని నిరోధించడానికి, ప్రజల ఆరోగ్య రక్షణకు తీసుకుంటున్న చర్యలు, ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1) (బి), చట్టం అమలు సమాచారం కోసం 2023 మార్చి 31 తేదీన రెండు కార్యాలయాలకు ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ ఆ రెండు కార్యాలయాలకు వేర్వేరుగా దరఖాస్తులు దాఖలు చేశారు. అయితే అధికార యంత్రాంగాలు ఆర్టీఐ సెక్షన్ 6 (1), 19 (1) దరఖాస్తులకు పూర్తి స్థాయిలో స్పందించ లేదు. దీంతో రాష్ట్ర సమాచార కమిషన్‌ను దరఖాస్తుదారు కాండ్రేగుల వెంకటరమణ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో రెండు అప్పీళ్లు (నెం.13319, 13320/ఎస్ఐసీ-ఐఆర్/2023)ను సమాచార కమిషనర్ ఐలాపురం రాజా విచారించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కల్తీ వ్యాపారులపై తీసుకుంటున్న చర్యలు, ఆర్టీఐ అమలుకు సంబంధించిన సమాచారాన్ని కోరి ఏడాది కావస్తున్నా సంబంధిత కార్యాలయాలు పూర్తి స్థాయిలో స్పందించకుండా దాటవేత దోరణితో వ్యవహరించడం తగదని విచారణ సందర్భంగా కాండ్రేగుల వెంకటరమణ ధ్వజమెత్తారు. తక్షణం ఎఫ్ఎస్-ఎస్ఏఐ-2006 సెక్షన్ 2 (1) (15) ప్రకారం ల్కెసెన్సింగ్, రిజిస్ట్రేషన్ ఆఫ్ బిజినెస్ రెగ్యులేషన్స్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణకు ఆహార కల్తీ నిరోధక విభాగం అధికారి హాజరయ్యారు.

# సమతుల్య ఆహారం తీసుకుంటే జుట్టు రాలడం ఆగిపోతుంది



ఈ రోజుల్లో జుట్టు రాలడం అనేది చాలా సాధారణ సమస్యగా మారింది. రోజురోజుకు యువత జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. హార్మోన్ల మార్పులు మరియు పోషకాహార లోపాలు మీ జుట్టు రాలడానికి కారణం కావచ్చు.

జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, మీ రెగ్యులర్ రోజువారీ అలవాట్లు దానిని గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని మీకు తెలుసా? అవును. హెల్తీ హెయిర్ కేర్ నియమావళిని అనుసరించడం మీ జుట్టు ఆరోగ్యానికి మంచిది.

ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు మరియు అధిక జుట్టు రాలడాన్ని నిరోధించే ఐదు ముఖ్యమైన అలవాట్ల గురించి తెలుసుకోండి. ఈ అలవాట్లను అనుసరించడం ద్వారా, మీరు సహజంగా బలమైన మరియు మృదువైన జుట్టును కాపాడుకోవచ్చు.

**సమతుల్య ఆహారం తీసుకోండి:** ఆరోగ్యకరమైన జుట్టును కాపాడుకోవడంలో సమతుల్య ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీ ఆహారంలో విటమిన్లు, ఖనిజాలు మరియు ప్రోటీన్లు సమృద్ధిగా ఉండేలా చూసుకోండి. ఆకు కూరలు, గుడ్లు, చేపలు, గింజలు మరియు విత్తనాలు వంటి ఆహారాలను చేర్చండి.

ఎందుకంటే అవి జుట్టు ఆరోగ్యానికి అవసరమైన పోషకాల యొక్క అద్భుతమైన వనరులు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లను మానుకోండి. ఎందుకంటే అవి మీ శరీరానికి జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలను అందకుండా చేస్తాయి. అల్పాహారం కోసం, మీరు బెర్రీలతో కూడిన ఓట్స్ గిన్నె మరియు కొన్ని బాదంపప్పులను తీసుకోవచ్చు.

**స్కాల్ప్ మసాజ్ ప్రయత్నించండి:** రెగ్యులర్ స్కాల్ప్ మసాజ్ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను ప్రేరేపిస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొన్ని నిమిషాల పాటు మీ స్కాల్ప్‌ను వృత్తాకార కదలికలలో సున్నితంగా మసాజ్ చేయండి. మీ వేలికొనలను ఉపయోగించి మంచి మసాజ్ తలకు రక్త ప్రసరణను పెంచుతుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

పడుకునే ముందు, కొన్ని చుక్కల గోరువెచ్చని కొబ్బరి లేదా ఆలివ్ నూనెను మీ తలకు పట్టించి ఐదు నిమిషాల పాటు సున్నితంగా మసాజ్ చేయండి. ఇది మిమ్మల్ని రిలాక్స్ చేయడమే కాకుండా మీ స్కాల్ప్‌కు పోషణనిస్తుంది మరియు మీ జుట్టును బలపరుస్తుంది.

**సరైన జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఎంచుకోండి:** జుట్టు రాలడాన్ని తగ్గించడానికి సరైన జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించడం చాలా ముఖ్యం. కఠినమైన రసాయనాలు మరియు సల్ఫేట్‌లు లేని సున్నితమైన షాంపూలు మరియు కండిషనర్‌లను ఎంచుకోండి. కలబంద, టీ ట్రీ ఆయిల్ లేదా కెరాటిన్ వంటి సహజ పదార్థాలను కలిగి ఉన్న ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా ప్రారంభించండి.

ఎందుకంటే అవి జుట్టును బలోపేతం చేయడానికి మరియు జుట్టు పెరుగుదలను పెంచడానికి సహాయపడతాయి. బయోటిన్ మరియు విటమిన్ ఇతో సుసంపన్నమైన సల్ఫేట్ లేని షాంపూని ఉపయోగించాలని నిర్ధారించుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు జుట్టు చిట్లడం తగ్గిస్తుంది.

**అధిక వేడి స్టైలింగ్‌ను నివారించండి :** కర్లింగ్ ఐరన్‌లు, స్ట్రెయిట్‌నర్‌లు మరియు బ్లో డ్రైయర్‌లు వంటి హీట్-స్టైలింగ్ సాధనాలను ఎక్కువగా ఉపయోగించడం వల్ల మీ జుట్టుకు హాని కలుగుతుంది. ఈ సాధనాల వినియోగాన్ని తగ్గించండి మరియు సాధ్యమైనప్పుడల్లా వేడి-రహిత స్టైలింగ్ ప్రత్యామ్నాయాలను ఎంచుకోండి. మీరు హీట్ స్టైలింగ్ సాధనాలను తప్పనిసరిగా ఉపయోగించినట్లయితే, నష్టాన్ని తగ్గించడానికి హీట్ ప్రొటెక్షన్.

**స్ప్రేని ఉపయోగించాలని నిర్ధారించుకోండి :** కర్లింగ్ ఐరన్‌ని ఉపయోగించకుండా, మీ జుట్టును అధిక వేడికి గురిచేయకుండా సహజంగా కనిపించే కర్ల్స్‌ను సాధించడానికి రాత్రిపూట మీ జుట్టుపై రోలర్‌లను ఉపయోగించి ప్రయత్నించండి. మరుసటి రోజు, మీ జుట్టు చిట్లినట్లు కనిపిస్తుంది.

**ఒత్తిడి స్థాయిలను నిర్వహించండి :** ఒత్తిడి జుట్టు రాలడానికి దోహదం చేస్తుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు వంటి ఒత్తిడిని తగ్గించే కార్యకలాపాలను ప్రయత్నించండి. అలాగే, తగినంత నిద్ర పొందడం, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతుల్యతను కాపాడుకోవడం మరియు ప్రియమైనవారి నుండి మద్దతు కోరడం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

లోతైన శ్వాస వ్యాయామాలను ప్రాక్టీస్ చేయడానికి ప్రతిరోజూ 10 నిమిషాలు కేటాయించండి లేదా మీ ఉదయం లేదా సాయంత్రం దినచర్యలో శీఘ్ర యోగాభ్యాసాన్ని చేర్చడానికి ప్రయత్నించండి.

# ఉప్పు ఎక్కువగా వాడుతున్నారా

## ఈ సమస్యల బారిన పడే ప్రమాదం



ఇప్పుడున్న జీవనశైలి కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడు తున్నాయి. తినే ఆహారం కారణంగా కూడా అనారోగ్యానికి గురయ్యే వారి సంఖ్య పెరిగిపోతోంది. ఇక మనం ప్రతినిత్యం వంటకాల్లో వాడేది ఉప్పు. చాలా మంది కేవలం రుచి కోసమే పలు వంటకాలను చేసుకుని వాటిని ఆస్వాదిస్తుంటారు.

అయితే చాలా వరకు వంటకాలు ఏవైనా సరే.. ఉప్పు లేకుండా వాటికి రుచి రాదు. ఏ వంటకంలో అయినా సరే.. ఉప్పు తగినంత పడాల్సిందే. అయితే ఉప్పు తగినంత తింటే మన ఆరోగ్యానికి ఏమీ కాదు. కానీ ఉప్పు మోతాదు మించితే మాత్రం మనకు అనారోగ్య సమస్యలు వస్తుంటాయి.

బీపీ, గుండెపోటు, కిడ్నీ సమస్యలు వస్తాయి. ఈ క్రమంలోనే నిత్యం మనం తగినంత మోతాదు కన్నా ఎక్కువ ఉప్పు తింటే మన శరీరం మనకు పలు లక్షణాలను తెలియజేస్తుంటుంది. వాటిని బట్టి మనం ఉప్పు ఎక్కువగా తింటున్నామని తెలుసుకోవాలి. ఆ మేర ఆహారంలో ఉప్పు తగ్గించాలి.

**ఉప్పు ఎక్కువగా తింటే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన:** ఉప్పు ఎక్కువగా తింటే రోజులో మూత్ర విసర్జనకు ఎక్కువ సార్లు వెళ్లాల్సి వస్తుంది. ఉప్పులో ఉండే సోడియంను శరీరం బయటకు పంపేందుకు నీటిని ఎక్కువగా ఉపయోగించుకుంటుంది. అందుకే మనకు తరచూ మూత్రం వస్తుంది. **మీకు గనక డయాబెటిస్ లేనట్లయితే, మూత్రవిసర్జన ఎక్కువగా అవుతు న్నట్లయితే..** అప్పుడు మీరు ఉప్పు ఎక్కువగా తింటున్నారని అర్థం చేసుకోవాలి. ఆ మేర ఆహారంలో ఉప్పు శాతాన్ని తగ్గించుకుంటే మంచి. లేకపోతే మరిన్ని సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

**శరీరంలో వాపులు:** ఉప్పు ఎక్కువగా తినేవారి శరీరంలో వాపులు వస్తాయి. ముఖ్యంగా కాలి మడమ భాగంలో ఉబ్బుతుంది. అక్కడ వేలితో టచ్ చేస్తే చర్మం లోపలికి పోతుంది. దానికి కారణం ఆ భాగంలో నీరు ఎక్కువగా చేరడమే. ఉప్పు ఎక్కువగా తినేవారిలో ఈ సమస్య కనిపిస్తుంది. దీన్నే ఎడిమా అని కూడా అంటారు. ఆహారంలో ఉప్పు తగ్గిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

శరీరంలో నీరు త్వరగా ఆవిరైపోతుంది: ఉప్పు ఎక్కువగా తినేవారి శరీరంలో నీరు త్వరగా అయిపోతుంది. ఫలితంగా డీహైడ్రేషన్ బారిన పడి తలనొప్పి వస్తుంది. కనుక ఆహారంలో ఉప్పు తగ్గించాలి. ముఖ్యంగా ఈ వేసవిలో శరీరం సహజంగానే డీహైడ్రేషన్ బారిన పడుతుంది. ఇక ఉప్పు అధికంగా తింటే త్వరగా డీహైడ్రేషన్ బారిన పడి, తద్వారా ఎండదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుంది. అందుకే ఉప్పు తగ్గిస్తే మంచిదంటున్నారు వైద్య నిపుణులు.

# నానబెట్టిన గింజలను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తింటే?



నానబెట్టిన గింజలు శక్తిని పెంచుతాయి, హార్మోన్ల ఆరోగ్యానికి చాలా మంచిది. నానబెట్టిన గింజలు తింటుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. నానబెట్టిన బాదం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే నీటిలో నానబెట్టి తీసుకునే గింజలు బరువు తగ్గడానికి సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

కొన్ని కిలోల బరువు తగ్గాలంటే పిస్తా, వాల్‌నట్‌లు చాలా బాగుంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే సామర్థ్యం నానబెట్టిన గింజలకు ఉంది. నానబెట్టిన గింజలను రోజూ ఉదయం తీసుకుంటుంటే గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో వాల్‌నట్స్, బాదం ప్రధాన పాత్ర పోషిస్తాయి.

# మెంతులను తీసుకుంటే డయాబెటిస్ జీవితంలో దగ్గరకు రాదు

మన దేశాన్ని మాత్రమే కాకుండా ప్రపంచం మొత్తాన్ని వణికిస్తున్న భయం.. డయాబెటిస్. మెంతి గింజలు వంటలో ఉపయోగించే వంటగదిలో ఉండే ఘరం మసాలా. మెంతుల చిన్న గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండే ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతి గింజలను తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. టైప్-2 డయాబెటిస్ ఉన్న రోగులకు మెంతి గింజల వినియోగం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్, ఇంటర్నేషనల్ జర్నల్ ఫర్ విటమిన్ అండ్ న్యూట్రిషన్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన 2015 అధ్యయనం ప్రకారం, వేడి నీటిలో నానబెట్టిన మెంతి గింజలను తీసుకోవడం వల్ల షుగర్‌ని సులభంగా నియంత్రించవచ్చు.

10 గ్రాముల మెంతి గింజలను నీటిలో నానబెట్టి వాడితే టైప్-2 మధుమేహం అదుపులో ఉంటుంది. డైటీషియన్లు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో మధుమేహ రోగులకు మెంతి గింజలను ఉపయోగించే మూడు సులభమైన మార్గాలను షేర్ చేశారు. ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా ఏ వ్యక్తి అయినా తన రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చు.

**మెంతి గింజలను ఉపయోగించే తొలి మార్గం:**

మధుమేహ వ్యాధిగ్రస్తులలో మెంతి గింజలను ఉపయోగించడానికి, ఒక టీస్పూన్ మెంతి గింజలను తీసుకుని.. వాటిని ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, ఈ నీటిని మరిగించి తాగండి. మీరు ఈ నానబెట్టిన మెంతి గింజలను తినగలిగితే, వాటిని నేరుగా మింగండి. ఇన్సులిన్ రెసిస్టెన్స్, పిసిఒఎస్, డయాబెటిస్ ఉన్నవారికి ఈ విత్తనాలను తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది . మధుమేహ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజూ ఉదయం ఈ విత్తనాలను తినవచ్చు.

**మెంతి గింజలను ఉపయోగించడానికి మరొక మార్గం:**

మెంతి గింజలను ఉపయోగించడానికి మరొక మార్గం విత్తనాలను మొలకెత్తినవి తినడం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మీరు వాటిని మొలకెత్తిన మెంతి గింజలను తినవచ్చు. మీరు ఈ మొలకెత్తిన విత్తనాలను పరాటాలు, శాండ్‌విచ్‌లు, సలాడ్‌ల రూపంలో తీసుకోవచ్చు.

**మెంతి గింజలను ఉపయోగించడానికి మూడవ పద్ధతి:**

మీరు మెంతి గింజలను పొడి రూపంలో కూడా తినవచ్చు. మెంతి గింజలు, చేదు గింజలను పొడిగా కలపండి. వాటి నుంచి పొడిని తయారు చేయండి. ఈ పొడిని ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో 1 టీస్పూన్ తీసుకుంటే మధుమేహం అదుపులో ఉంటుంది.

**మెంతి ప్రయోజనాలు:** వర్షాకాలం, చలికాలంలో లభించే పచ్చి కూరగాయలలో మెంతులు కూడా ఒకటి. మెంతి ఆకులు తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచి గుండె ఆరోగ్యంగా ఉంచుతుంది. పురుషులలో వంధ్యత్వాన్ని తొలగించడంలో ఈ కూరగాయ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది బరువును నియంత్రిస్తుంది. మెంతులు శరీరంలో మంటను తగ్గిస్తాయి. ఇది దగ్గు, దిమ్మలు, బ్రోన్కైటిస్, తామర నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

**పోషకాల నిధి:** మెంతులు తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రయోజనకరం.. ఎందుకంటే ఇందులో ఉండే ఐరన్, మెగ్నీషియం, కాపర్, విటమిన్ బి6, ప్రొటీన్, యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయ పడతాయి. అదనంగా, ఇది పిండి పదార్థాలను గ్రహించే కరిగే ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.

**బరువును అదుపులో ఉంచుతుంది:** అధిక బరువు ఉన్నవారు అధిక రక్త చక్కెరతో సమస్యలను కలిగి ఉండవచ్చని చెబుతారు. ఇది ఊబకాయాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతికూరలో పీచు అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల కడుపు చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. అనారోగ్యకరమైన, మసాలా లేదా జంక్ ఫుడ్స్ తినాలనే కోరిక ఉండదు. మెంతి నీరు తాగడం వల్ల బరువు తగ్గుతారు అని చాలా మంది నమ్ముతారు.



# పాలకూర ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా..



పాలకూర పకోడీ తయారీకి కావాల్సినవి: ఉప్పు సరిపడినంత, ఉల్లిపాయ - 2 పెద్దది, పాలకూర - 2 కప్పులు, శనగపిండి - 7 టీస్పూన్లు, ఎర్ర మిరప పొడి - 1 స్పూన్, పసుపు పొడి - 1 స్పూన్, కాల్చిన కొత్తిమీర గింజల పొడి, వాము - ఒక టీ స్పూన్, నూనె, ఒక చిటికెడు బేకింగ్ సోడా

పాలకూర పకోడీలను ఎలా తయారు చేయాలంటే: ఉల్లిపాయను సన్నని ముక్కలుగా కట్ చేసుకోండి. మెత్తగా తరిగిన పాలకూర, ఉల్లిపాయను గ్రాము పిండి, ఉప్పు, ఇతర పొడి సుగంధ ద్రవ్యాలతో కలపండి. పిండిని సరిగా కలపాలి. ఆ పిండిలో ఒక టేబుల్ స్పూన్ వంట నూనె, సరిపడా నీరు కలపాలి. ఇప్పుడు ఇప్పుడు పిండిని చిన్న చిన్న భాగాలుగా తీసుకుని నూనెలో వేయించాలి. మీకు ఇష్టమైన చట్నీతో కలిపి వేడి వేడి పాలకూర పకోడీ కుమ్మేయండి..

పాలకూర తినడం వలన.. ఇన్ఫెక్షన్ ప్రమాదం నుంచి బయటపడొచ్చు. పాలకూరలో విటమిన్ సి, బీటా కెరోటిన్ వంటి పోషకాలు ఉంటాయి. ఇది కాకుండా, ఇందులో పొటాషియం, ఫోలేట్ ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వ్యాధుల బారి నుంచి రక్షిస్తుంది. పాలకూరలో కాల్షియం కూడా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చడంలో సహాయపడుతుంది. పాలకూరలో మెగ్నీషియం ఉంటుంది.

ఇది మన శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతుంది. పాలకూర తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలోని టాక్సిన్‌లను తొలగిస్తుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది.

అనేక రకాల క్యాన్సర్‌తో పోరాడడంలో సహాయపడుతుంది. పాలకూరలో ఉండే ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్‌లు.. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

# తెల్ల గుమ్మడికాయ రసంతో ఇన్ని ప్రయోజనాలా..?

తెల్ల గుమ్మడికాయ.. దాదాపు అందరు చూసే ఉంటారు. ఇంగ్లీష్ లో దీన్ని వైట్ పంప్కిన్ అంటారు. చాలా మంది తెల్ల గుమ్మడికాయ పలు రకాలుగా తింటూ ఉంటారు. కానీ తెల్ల గుమ్మడికాయలో ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. తెల్ల గుమ్మడికాయలో విటమిన్లు, మెగ్నీషియం, ఐరన్ మరియు ఫాస్పరస్ అధిక మొత్తంలో ఉంటాయి. మనలో చాలా మందికి మద్యపానం అలవాటు ఉంటుంది. మద్యపానం వలన కాలేయ సంబంధిత వ్యాధులకు లోనవుతుంటారు. అంతేకాకుండా కొంత మంది చిన్న పిల్లల్లో పోషణ సరిగా లేకపోవటం కారణంగా మెదడు మెదడు ఎదుగుదల నిలిచిపోతుంది. ఫలితంగా చాలా రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో తెల్ల గుమ్మడికాయ రసం ఎంతో మేలు చేస్తుంది. తెల్ల గుమ్మడికాయ రసం తాగడం వల్ల కలిగె లాభాల గురించి తెలుసుకుందాం.

**తెల్ల గుమ్మడికాయ రసం తయారీ విధానం:**



ఏదైనా సరే.. తినడానికి,తాగడానికి సరైన విధానం, సరైన సమయం తెలిసి ఉండాలి. అప్పుడే దాని లాభాలను మనం పొందుతాం,తెల్ల గుమ్మడికాయ రసం తాగడం వల్ల శరీరానికి ఎన్నో లాభాలు ఉన్నాయి. కానీ ఈ జ్యూస్ చేసే సరైన విధానం మనకి తెలిసి ఉండాలి. ఈ జ్యూస్ ని చేయడానికి ముందుగా తెల్ల గుమ్మడికాయని తీసుకొని.. దాని పొట్టు తీసిన తరువాత మిక్సీలో వేసి గ్రైండ్ చేసి జ్యూస్ తయారు చేసుకొని తాగాలి.

**కాలేయానికి ఉపయోగకరం:**

కాలేయంలో వేడి పెరిగినప్పుడు.. పొట్టలో, చర్మం , ఛాతీలో మంట వంటి సమస్యలు ప్రారంభం అవుతాయి. దీని వల్ల మన శరీరం, ముఖంపై మొటిమలు మరియు దద్దుర్లు రావడం ప్రారంభ మవుతుంది.

అనారోగ్యకరమైన ఆహారం వల్ల కాలేయంలో మురికి పేరుకుపోతుంది. దాని ప్రభావం మన చర్మంపై కూడా కనిపిస్తుంది. ఇలా కాలేయ వీధిలో కలిగే లోపాలను తెల్ల గుమ్మడికాయ రసంతో చెక్ పెట్టొచ్చు.

**మెదడుకు చాలా ప్రయోజకరం:**

సాధారణంగా మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్న వారికి చిన్నతనం నుండే ఇలాంటి లోపాలు సంక్రమిస్తాయి. దీనికి కారణం చిన్నప్పుడు వారికి లభించాల్సిన పోషణ లభించకపోవడం. కొంత మందిలో అయితే వయస్సుతో పాటు మైగ్రేన్ సమస్య కూడా పెరుగుతుంది, మరికొందరిలో ఒత్తిడి వల్ల డిప్రెషన్ లోకి వెళ్తారు. మానవ శరీరంలో ఒక కంప్యూటర్ లా పనిచేస్తుంది అవటమే మెదడు. మెదడులో ఎన్నో జ్ఞాపకాలు నిక్షిప్తమై ఉంటాయి. ఈ క్రమంలో మెదడులో తలెత్తే సమస్యల కారణంగా ఆ వ్యక్తి తనకు తానే సమస్యగా తయారు అవుతాడు. ఇలాంటి సమయాల్లో ఈ రసాన్ని క్రమం తప్పకుండా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే మెదడు చురుకుగా మారటమే కాకుండా జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడుతుంది.

# ఇందిరమ్మ యాప్ గురించి తెలుసుకోండి

ఎన్నికల్లో కాంగ్రెసు గెలిపించాలి మహిళా నేత మాకెన లక్ష్మి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజల కష్టాలు తొలుగుతాయని విశాఖ తూర్పు నియోజక వర్గం కాంగ్రెస్ మహిళా నాయకురాలు మాకెన లక్ష్మి అన్నారు. ఎంవీపీ కాలనీ లో కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటిఇంటికీ తిరిగి విజయవాడ అంధ్రరత్న భవన్ లో పీసిసి అధ్యక్షురాలు షర్మిల ఆదివారం ప్రారంభించిన ఇందిరమ్మ అభయహస్తం యాప్ వివరాలు మహిళలకు వివరించారు.ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదింటి మహిళలకు సాధికారత కల్పించేందుకు ఇందిరమ్మ అభయహస్తం యాప్ ప్రారంభించిందని తెలిపారు.ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలోని పేద మహిళలకు ప్రతినెల ఐదువేల రూపాయలు అందచేస్తారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి మహిళకు ఈ పథకం ద్వారా ఐదువేల రూపాయలు అందచేస్తామని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అష్టకష్టాలపాలు చేశాయని విమర్శించారు.పెరిగిన నిత్యావసరాల ధరలతో, సరైన ఉపాధి లేక ఎన్నో కుటుంబాలు పస్తులుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు గట్టెక్కుతాయని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాకెన లక్ష్మి పిలుపునిచ్చారు.

# మహిళతోనే దేశాభివృద్ధి అంటున్న మాజీ ఎంపీ డా .బొత్స ఝాన్సీ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎస్ ఓ ఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమం వారిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని తోటవీధి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఎస్ఓఎస్ లబ్ధిదారులైన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మహిళ అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం సమాజం దేశం అభివృద్ధి చెందుతుందని స్త్రీ యొక్క పాత్ర అన్ని రంగాలలో విద్య వైద్య ,ఆరోగ్య సైనిక అంతరిక్ష విభాగాల్లో విస్తరిస్తున్నదని. కాబట్టి ప్రస్తుతం ప్రతి మహిళ తన అభివృద్ధితో పాటు పిల్లల యొక్క అభివృద్ధి బాధ్యత మన పైనే ఉందనీ అన్నారు కాబట్టి వారిని క్రమశిక్షణతో మంచి పౌరులుగా ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మనపై ఉన్నదని పేర్కొన్నారు .తదుపరి మహిళలకు ఏర్పాటు చేసిన క్రీడలలో బహుమతులను ప్రధానం చేశారు. తర్వాత స్కూల్ పిల్లలకు బ్యాగులు నోట్ పుస్తకాలు స్టేషనరీ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీతం ఇంజనీరింగు కాలేజి చైర్మన్మ దా.మజ్జ శశిభూషనరావు మాట్లాడుతూ లందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్త్రీ యొక్క పాత్ర అభివృద్ధిలో ప్రధానమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ కేసరి అప్పారావు మరియు సభ్యులు గొండు సీతారాం పాల్గొని బాలలకై ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ చర్యలను అలాగే మహిళలకు కల్పిస్తున్న అభివృద్ధి రక్షణ కొరకు తీసుకున్న చట్టాల గురించి తెలిపారు .తదుపరి ప్రోగ్రాం మేనేజర్ కే డీ రాజు డైరెక్టర్ రవి కుటుంబ బలోపేత పథకము ద్వారా మహిళలకు వివిధ కార్యక్రమాలు వారి ఉపాధికి పిల్లలు విద్యాభ్యాసానికి నైపుణ్య మరియు ట్యూషన్ కార్యక్రమాలు తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ప్రతినెల ఆర్థిక సహాయం ఎస్ఓఎస్ చేస్తుందని చెప్పారు ఎస్ ఓ ఎస్ గ్రామాల్లో పనిచేస్తున్న మహిళ యానిమేటర్లకు ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఎస్ సిబ్బంది , సుమారు 250 మంది మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాత్రమే స్టీల్ ప్లాంట్ కోసం చిత్త శుద్ధితో పోరాడుతుంది : ప్రియాంక దండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పోరాటం చేస్తోందని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రియాంక దండి ఒక ప్రకటనలో తెలియజేసారు. ప్రజలు కాంగ్రెస్ ని ఆధరించి గెలిపిస్తే స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అంతే కాకుండా స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టడానికి 10 మిలియన్ టన్నుల సామర్థ్యనికి చేరుకోవడానికి పెట్టుబడి సహాయం,సొంత ఘనుల కేటాయించమని కూడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరవచ్చని ఆమె అన్నారు, దాదాపు 2 సంవత్సరాలుగా కార్మిక సంఘాలతో పాటు నేను కూడ అనేక పోరాటాలు చేశాను, నిరాహార దీక్ష కూడ చేసానని, స్టీల్ ప్లాంట్ నిలబడే వరకు నేను పోరాడతానని, ఈ నెల 15 వ తేదీన త్రిష్ణ మైదానంలో కాంగ్రెస్ తలపెట్టిన స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను ఆమె కోరారు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వై.వైస్ షర్మిల ముఖ్య అతిధులుగా పాల్గొనబోతున్నారని తెలిపారు.

# ఎన్నికలలో జిల్లా పోలీసుల సమన్వయం గురించి అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి జిల్లాకు బీహార్ రాష్ట్రం నుండి కేంద్ర పోలీసు దళం ఆర్.పీ.ఎస్.ఎఫ్ (రైల్వే ప్రొటెక్షన్ సెక్యూరిటీ ఫోర్స్) కంపెనీ చేరుకుంది. వీరికి చోడవరంలో ఉన్న చైతన్య బి.ఈ.డి కాలేజ్ లో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మరియు ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటారు. దీనిలో భాగంగా గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్‌లు, రూట్ మార్చ్ లు, పాయింట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, తదితర విధులు ఎన్నికలు పూర్తయినంతవరకు నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా ఆర్.పి.ఎస్.ఎఫ్ దళాలతో జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ఆర్.పి.ఎస్.ఎఫ్ బలగాలతో జిల్లాలోని పరిస్థితుల గురించి అవగాహన కల్పించారు. ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఒక టీం గా అనకాపల్లి జిల్లా పోలీస్ లతో సమన్వయం చేసుకొని పనిచేయడం గురించి, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు గురించి అవగాహన కల్పించారు.

గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఆర్.పీ.ఎస్.ఎఫ్ మరియు జిల్లా పోలీసుల సమన్వయం తో పనిచేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. వారికి వసతి సౌకర్యాలు చూపించి, లైజన్ ఆఫీసర్ ను నియమించి ఎటువంటి అవసరం ఏర్పడిన వెంటనే తెలియజేయాలని ఈ సందర్భంగా వారికి తెలిపారు.

అనంతరం అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ ఎస్.అప్పలరాజు ఆధ్వర్యంలో ఆర్.పి.ఎస్.ఎఫ్ దళాలు మరియు చోడవరం పోలీసులు ఐటీ కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్, గవర్నమెంట్ కాలేజ్, గాంధీ గ్రామం, నరసయ్య పేట, కోపరేటివ్ కాలనీ, టీచర్స్ కాలనీ, ద్వారకా నగర్ ప్రదేశాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఆర్.పీ.ఎస్.ఎఫ్. కంపెనీ కమాండర్ జగదీష్ రాజ్, చోడవరం ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# కొణతాల విజయం కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర భవిష్యత్తు కోసమే తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు పొత్తు అని మాజీ ఎమ్మెల్యే పీలాగోవిందసత్యనారాయణ అన్నారు . పట్టణంలోని ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరిగింది. తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణను కార్యకర్తలకు పరిచయం చేశారు .ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు రామకృష్ణ జనసేన టిడిపి బిజెపిఉమ్మడి అభ్యర్థినితెలిపారు. ఆయన విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడమే ధ్యేయంగా పని చేయలన్నారు . టీడీపీ శ్రేణులందరూ ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడమే లక్ష్యంగా పనిచేయాలి పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు అభిమానులు పనిచేయాలని పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలే పునాది అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నిబద్ధతతో పనిచేస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తల బలం అన్నారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు తమ సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్రంలో దుష్ట పరిపాలన అంతమొందించాలని అన్నారు. అంతకుముందు పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పాల్గొన్నారు.

# ఎన్నికలలో మీడియా పాత్ర కీలకమైనది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏ ఎన్నికలలోనైనా ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియాల ప్రభావం కీలకంగా మారిందని డీపిఆర్ఓ డి.సాయిబాబా తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా మీడియాలో పలు మార్పులు సంభవిస్తూ ఉన్నాయని చెప్పారు. వార్తలు వ్యాసాలు విశ్లేషణలు తమ స్వరూప స్వభావాలను ఆధునీకరించుకోవడం జరుగుతుందన్నారు. వివిధ పార్టీల ప్రతినిధులు రాజకీయ నాయకులు ఉపన్యాసాలు కొత్త రూపం సంతరించుకుంటున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎంసిఎంసి టీమ్ మరింత ప్రతిభావంతంగా ఆలోచిస్తూ పెయిడ్ న్యూస్ లను గుర్తించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను క్షుణ్ణంగా అవగతం చేసుకొని వార్తా పత్రికలు, వార్తా చానళ్ళు, సోషల్ మీడియా మొదలైన మాధ్యమాలలో వివిధ పార్టీలకు సంబంధించి అనుకూలంగా వ్యతిరేకంగా ప్రజల దృష్టిని మళ్లించేలా ఉండే వార్తలను పెయిడ్ న్యూస్ గా గుర్తించవలసి ఉంటుందన్నారు. జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి జి.గోవిందరావు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రకటనలకు ముందస్తు అనుమతి, ఆడిట్ విధివిధానాలను గురించి వివరించారు. అనంతరం ఎంసీఎంసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణా కార్యక్రమాల కోఆర్డినేటర్ డిఎం సివిల్ సప్లైస్ జయంతి, ఎం సి ఎం సి సభ్యులు దామోదరం సంజీవయ్య న్యాయ కళాశాల రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ టి.వై.నిర్మలాదేవి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కంప్యూటర్ లెక్చరర్ జి.గిరీష్ రెడ్డి డి ఐ పి ఆర్ ఓ కే.ఇంద్రావతి, డి ఎల్ డి ఓ నాగమణి ఎల్ డి ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో 14 వసంతం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మేనిఫెస్టోయే భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి ప్రతి ఇంటా విద్య, ఆర్థిక, సామాజిక విప్లవాలకు దారులు తీస్తున్నామని, మన లక్ష్యాలు సాకారం అవుతున్నాయి. మన విజయాలు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరో మారు జయకేతనం ఎగురవేయాలని, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కరరావు,మండల అధ్యక్షులు బూరె బాబురావు తెలిపారు. మండలంలోని అలమండ కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. దేవుని దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో 14 వసంతాలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు చేపట్టి ప్రజలకి బాగా చేరువ అయిన వైసీపీ పార్టీ ప్రజల మన్నాలలు పొందిందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. తొలుత దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వైసిపి జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు భాస్కరరావు, మండల అధ్యక్షులు బూరెబాబు రావు, జడ్పిటిసి కర్రీ సత్యం, మండల యువజన విభాగం అధ్యక్షులు సూరినాయుడు మండల కన్వీనర్ కెవి రమణ, గ్రామ సర్పంచ్, వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోస్తని విద్యాపీట్ లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు



**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తని విద్యాపీఠం స్కూల్లో ఫేర్వెల్ డే వేడుకలను గోస్తని స్కూలు విద్యాసంస్థల అధినేత కాళ్ల సూరిబాబు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పదో తరగతి ఆల్ ద బెస్ట్ చెబుతూ ఎంతో సంతోషంగా ఈ కార్యక్రమాన్ని జరిపారు అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా అదే పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ కూడా ఘనంగా శాలువాతో సన్మానం చేసి జ్ఞాపికలను అందించారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు నర్సాపురం గ్రామానికి చెందిన కెల్లా. శ్రీను ,కిలారి. శంకర్ అకాలంగా ప్రమాదానికి గురై మరణించిన వారి జ్ఞాపకార్థం షటిల్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పైడిరాజు మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయలతో రెడ్డిపల్లి రామాలయం నిర్మాణం



**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఉన్న 100 సంవత్సరముల చరిత్ర గల రామాలయం పునః నిర్మాణ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస శ్రీకారం చుట్టారు ఈ నిర్మాణానికి గ్రామస్తుల నుంచి నిధులు సుమారు 20 లక్షలు సమకూరగా సిజిఎఫ్ నిధులు సుమారు కోటి రూపాయలతో ఆలయమును నూతనంగా చేపట్టెదమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ రావు తెలిపారు సమస్త లోకానికి ఆదర్శప్రాయుడైన శ్రీరామచంద్ర మూర్తి ఆలయము ప్రతి గ్రామంలో ఉండాలని అప్పుడే ప్రతి గ్రామములో సుభిక్షంతో ఉంటుందని ఈ సందర్భంగా తెలుపుతూ ఈ ఆలయ నిర్మాణంలో పాల్పంచుకున్నందుకు నాకు చాలా ఆనందంగా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు రెడ్డిపల్లి జగదీష్ బాబు రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సిరుగుడి ఆదిబాబు న్యాయవాది ఈర్ల ఈశ్వరరావు మాజీ జెడ్పిటిసి కేదాము మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కే లక్ష్మణ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 9వ వార్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంవీవీ సత్యనారాయణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్థానిక జీవీఎంసీ 9 వవార్డు ఇందిర ప్రియదర్శిని కాలనీలో సోమవారము లిఅంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో ఆనందనియంగా ఉందని,అటువంటిమహానీయుడు విగ్రహాన్ని ఈరోజు ఈకాలనీ వాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం కూడా లిహర్షనీయమని ఎం.వి గారు తెలిపారు .కార్యక్రమంలో 9 వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతి దాస్, మండల అధ్యక్షులు ఉమ్మడి దాస్, విశాఖ నగర వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి అది సంఖ్యలో కాలనీవాసులు మహిళలు పార్టీ శ్రేణులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోవాలో యాక్సిడెంట్.. నెల్లూరు యువతి దుర్మరణం



గోవాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా యువతి పూజిత దుర్మరణం చెందింది. స్నేహితుడితో కలిసి లంచ్ చేసేందుకు హోటల్ కు వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన పూజిత ఆసుపత్రికి తరలిస్తుండగా తుదిశ్వాస వదలగా.. ఆమె స్నేహితుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అంజునా పోలీసుల వివరాల ప్రకారం..

ఏపీకి చెందిన పూజిత, హర్యానాకు చెందిన శివం ఉప్లాక్ స్నేహితులు.. ఇద్దరూ గోవా ట్రిప్ కు వచ్చారు. స్థానికంగా బైక్స్ రెంట్ కు ఇచ్చే ఓ షాప్ లో స్కూటీని అద్దెకు తీసుకున్నారు. సోమవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసేందుకు అంజునాలోని ఓ రెస్టారెంట్ కు బయలుదేరారు. స్కూటీని శివం నడుపుతుండగా పూజిత వెనక కూర్చుంది. స్టార్ కో జంక్షన్ లో స్కూటీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గోడను ఢీ కొట్టింది. దీంతో వెనక కూర్చున్న పూజిత ఎగిరి రోడ్డుపై పడిపోయింది. వెనకే వేగంగా వస్తున్న కారు ఆమె పైకెక్కింది. అయినా డ్రైవర్ కారును ఆపకుండా ముందుకు పోనివ్వడంతో పూజిత శరీరం నలిగిపోయింది.

దాదాపు వంద మీటర్ల వరకు కారు ఆమెను ఈడ్చుకెళ్లింది. శివం కూడా గాయాలపాలయ్యాడు. స్థానికులు వారిద్దరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. పూజిత అప్పటికే చనిపోయిందని వైద్యులు ప్రకటించారు. శివంను ఎమర్జెన్సీ వార్డులో చేర్చి చికిత్స అందిస్తున్నారు. కాగా, పూజిత డెడ్ బాడీని బంబోలిమ్ లోని మెడికల్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామని, పోస్టుమార్టం చేశాక ఆమె కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అంజునా పోలీసులు తెలిపారు. కారు డ్రైవర్ సమ్రీన్ భవానీని అదుపులోకి తీసుకుని ప్రమాదం జరిగిన తీరుపై విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

## అందుబాటులోకి 22 ఎలక్ట్రిక్ బస్సులు.. ప్రారంభించిన మంత్రులు



హైదరాబాద్: టీఎస్ఆర్టీసీ లో కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జెండా ఊపి వీటిని ప్రారంభించారు.

అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్న మొత్తం 500 బస్సులు ఆగస్టు నాటికి రానున్నాయి. ఇవన్నీ నాన్ ఏసీ బస్సులే. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల స్థానంలో వస్తున్న బస్సులని గ్రేటర్ అధికారులు చెబుతున్నారు. ఈ బస్సుల్లోనూ మహిళలు ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. నగరంలోని అన్ని ప్రాంతాలకు నడుస్తాయి. ఛార్జింగ్ కోసం బీహెచ్ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లు తీసుకున్నారు. మరోవైపు ఆర్టీసీ సొంతంగా 565 డీజిల్ బస్సులు సమకూర్చుకుంటోంది.

ఇందులో 125 మెట్రో డీలక్స్‌లుంటాయి. ఇవన్నీ జూన్‌లో అందుబాటులోకి వస్తాయి. మరో 440 బస్సుల్లో 300 మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు కాగా 140 ఆర్డినరీ బస్సులు. ఈ బస్సులన్నిటిలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుంది.

## ఏపీలో ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు

**జనసేనలో చేరిన వంశీకృష్ణ,టీడీపీలో చేరిన సి.రామచంద్రయ్య**



ఏపీలో ఇద్దరు ఎమ్మెల్సీలపై శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు అనర్హత వేటు వేశారు. జనసేనలో చేరిన వంశీకృష్ణ, టీడీపీలో చేరిన సి.రామచంద్రయ్యలపై ఆయన చర్యలు తీసుకున్నారు. వీరిద్దరూ వైసీపీ తరపున ఎమ్మెల్సీలుగా గెలుపొందారు. అయితే ఇటీవల ఇద్దరూ వైసీపీకి గుడ్ బై చెప్పి పార్టీలు మారారు. దీంతో, వీరిపై చర్యలు తీసుకోవాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు, మండలి కార్యదర్శికి మండలిలో చీఫ్ విప్ మేరిగ మురళీధర్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పార్టీ ఫిరాయింపులపై సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం ఇద్దరి సభ్యత్వాలపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేశారు.

## కార్మికులకు కనీస వేతనాలు అమలు - బకాయి జీతాలు విడుదల చేయాలి.



విశాఖ సమాచారం నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లోని నూకాలమ్మ గుడి ఆవరణలో సిఐటియు మండల సమన్వయ కమిటీ సమావేశం ఎం రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు అనకాపల్లి జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి వరలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక పెరుగుతున్న ధరలతో తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, అనేక రంగాల కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాక అప్పుల పాలు అవుతున్నారని వక్తలు అన్నారు. ఇటీవల జరిగిన అంగన్వాడీ ఉద్యమ నేపథ్యంలో సమ్మె జీతాలను ప్రభుత్వం ఇస్తానని నేటి వరకు ఇవ్వలేదని, ఆశాలకు పని భారం పెరిగిందని, మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంపు హామీ నేటికీ నెరవేరలేదని, పంచాయతీ కార్మికులకు నెలలు తరబడి జీతాలు రాకపోవడంతో పాటు అతి తక్కువ జీతాలతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారన్నారు. ఈ నేపధ్యంలో కార్మికుల సమస్యలపై ఇటీవల కాలంలో సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలు, పోరాటాలు నిర్వహించిందని కొన్ని డిమాండ్లు సాధించుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఈ పోరాటాలను మరింత ఉధృతం చేయడం ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని నాయకులు ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు, సిఐటియు నాయకులు ఎం రాజేష్, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు ఎం. దుర్గా రాణీ, ఆశా యూనియన్ నాయకులు వరలక్ష్మి, లక్ష్మి, ఐకెపి నాయకులు సత్యనారాయణ, సూర్యనారాయణ, నాగమణి, మిడ్ డే మీల్ నాయకులు ఎన్ నారాయణరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్డబ్ల్యూఎస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో బాధితులకు ఆర్థిక భరోసా



విశాఖసమాచారం:విశాఖపట్నం: ప్రమాద బాధితులకు ఎల్లప్పుడూఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అండగా ఉంటుందని లు పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవి వి సత్యనారాయణ గారు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక జీవీఎంసీ 16 వ వార్డ్ మద్దిలపాలెం కృష్ణ కాలేజీ సమీపములో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన తామాడ శ్రీను (41) కుటుంబ సభ్యులకు పార్లమెంట్ సభ్యులు,తూర్పునియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ మృతుని నివాసమునకు వెళ్లి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయిన 6.50 వేలరూపాయల చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి సహాయంనిధితోడ్పాటుఅందిస్తోందని అన్నారు.ఆరోగ్యశ్రీ జాబితాలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధిఎంతగానోదోహదపడుతుందన్నారు. అయితే ఇటీవలే ఈ కుటుంబానికి వైయస్సార్ బీమా ద్వారా 5 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అందించరన్నారు.ఈ సందర్భంగా బాధితుల కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకొని అధైర్య పడవద్దని ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు,JCSకన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి,పార్టీ శ్రేణులు మహిళలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ వార్షికోత్సవ దినోత్సవం



పార్వతీపురం, మార్చి 12 (విశాఖ సమాచారం ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వాన వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి నేటికీ 13 ఏళ్ల కాలం పూర్తి చేసుకునీ 14వ ఏడాదిలో కి అడుగు పెట్టిన శుభ సందర్భంగా నేడు పార్వతీపురం నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు సారథ్యంలో నియోజకవర్గ పరిధిలో గల నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయం వద్ద వైసీపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వందలాది మంది పార్టీ శ్రేణులతో కలిసి వైయస్ఆర్ విగ్రహం వద్దకు పాదయాత్రగా నడుచుకొని వెళ్లి వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే కోరి దివంగత నేత రాజశేఖరరెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి దేశ చరిత్రలోనే ఏ నాయకుడికి సాధ్యంకాని రీతిలో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి గత 58 నెలల పరిపాలా కాలంలోనే దేశానికే ఆదర్శ ప్రాయమైన పరిపాలనను కొనసాగించి దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ రాష్ట్ర ప్రజలకు సుభిక్షమైన పాలనను అందించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్ ని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునీ ఈ ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు అందరం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపు ఇవ్వడం జరిగింది.

అనంతరము ఎమ్మెల్యే గారు అందరి సమక్షంలో నాలు మండలాల పార్టీ అధ్యక్షులు చేతులు మీదుగా కేక్ కట్ చేసి ఒకరికి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలుపుతూ జై జగన్, జై జోగారావు, జోహార్ వైయస్ఆర్ అని నినాదాలు చేస్తూ ఘనంగా పార్టీ ఆవిర్భావం నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బోమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, పాలవలస మురళీకృష్ణ, మున్సిపల్ ఛైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ ఛైర్మన్ లు కొండపల్లి రుక్మిణి, యిండుపూరు గున్నేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, మామిడి బాబ్జీ, అలజంగి రవి కుమార్, ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ రమణమ్మ, గుడివాడ నాగమణి, ఏఎంసి ఛైర్పర్సన్, వైస్ ఛైర్మన్, సీనియర్ నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బి కృష్ణమూర్తి, జనరల్ సెక్రెటరీ వెంపలి గురూ రాజు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనవరాలి సినీ ఎంట్రీపై ఆశా భోంస్లే కీలక ప్రకటన



మనవరాలు జనై భోంస్లే సినిమాల్లో సక్సెస్ కావాలని ఆకాంక్షించిన ఆశా భోంస్లే
'ది ప్రైడ్ ఆఫ్ భారత్-ఛత్రపతి శివాజీ మహారాజ్' చిత్రం ద్వారా జనై భోంస్లే సినీ ఎంట్రీ
జనైని సినిమా ప్రపంచంలోకి స్వాగతించిన నటి శ్రద్ధా కపూర్

ప్రముఖ గాయని ఆశా భోంస్లే సోమవారం తన మనవరాలు జనై భోంస్లే సినీ ఎంట్రీపై కీలక ప్రకటన చేశారు. ఆమె తన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా భారతీయ సినిమాల్లోకి తన మనవరాలు ప్రవేశిస్తున్నట్లు ప్రకటించారు.

"ది ప్రైడ్ ఆఫ్ భారత్-ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రంలో నా అందమైన మనవరాలు జనై భోంస్లే భాగం కావడం పట్ల నిజంగా చాలా సంతోషిస్తున్నాను. సినీ ప్రపంచంలో జనై కోరుకుంటున్న గమ్యస్థానాన్ని చేరుకుంటుందని నేను హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను. ఆమెకు, సినిమా తీస్తున్నదర్శకుడు సందీప్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని ఆమె తన పోస్ట్‌లో రాశారు.

ఇక ఆశా భోంస్లే పోస్ట్ ప్రకారం 'ది ప్రైడ్ ఆఫ్ భారత్ - ఛత్రపతి శివాజీ మహారాజ్' పేరుతో రాబోయే చిత్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ భార్య రాణి సాయి భోంసాలే పాత్రలో ఆమె మనవరాలు జనై కనిపించనుంది. ఈ చిత్రం ద్వారా సందీప్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇమ్మోర్సో స్టూడియో, లెజెండ్ స్టూడియో కలిసి దీనిని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా డిసెంబర్ 19, 2026న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ చిత్రంలో జనైని ఎంపిక చేయడం పట్ల చిత్ర నిర్మాత సందీప్ సింగ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. "ఛత్రపతి శివాజీ మహారాజ్ కుటుంబ వంశానికి చెందిన వారసుడు, చాలా తెలివైన, నిష్ణాతులైన కుటుంబంతో తన వంశాన్ని పంచుకున్న జనైని పరిచయం చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. దివంగత లతా మంగేష్కర్జీ, ఆశా భోంసలేజీ లకు మనవరాలు. రాణి సాయి బాయి పాత్రకు ఆమె పూర్తి న్యాయం చేస్తుంది" అని అన్నారు.

ఆశా భోంస్లేతో పాటు బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ కూడా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా జనైని చిత్ర పరిశ్రమకు స్వాగతించింది. "మేరీ బెహెన్ ఫిల్మో మే ఆనే వాలీ హై.. హమ్ సబ్‌కో ఎంటర్‌టైన్ కర్నే" అని జనైతో కలిసి ఉన్న ఫొటోను శ్రద్ధా పోస్ట్ చేసింది.

# అయోధ్యకు సైకిల్‌పై పయనం



అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారుల సూచన మేరకు సైకిల్‌పై ప్రయాణం చేస్తూ తక్కువ సమయంలో అయోధ్యకు చేరుకుని రికార్డు నెలకొల్పుతానని కొల్లివానిపాలేనికి చెందిన పీలా మణీంద్ర తెలిపాడు. సోమవారం అచ్యుతాపురం నుంచి సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టాడు. 1,700 కిలోమీటర్ల దూరాన్ని పదిరోజుల్లోగా పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గతంలో అయ్యప్ప ఆలయం, కోల్‌కతా, విజయవాడ, తిరుపతి, చెన్నై వంటి పట్టణాలకు సైకిల్‌యాత్ర చేశారు. యూత్ హాస్టల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వసతి, భోజన సదుపాయం కల్పిస్తోందన్నారు. యాత్రను గ్రామపెద్దలు కూండ్రపు వెంకునాయుడు, కోన బుజ్జి, భీముని నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు.

# కుప్పకూలిన తేజస్

జైసల్మేర్: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో భారత వాయుసేన కు చెందిన ఓ తేజస్ యుద్ధ విమానం నేలకూలింది. శిక్షణ కార్యకలాపాల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అప్రమత్తమైన పైలట్ సురక్షితంగా ముందుగానే బయటకు వచ్చేసినట్లు చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు వెలికితీసేందుకుగానూ ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు వాయుసేన తెలిపింది.

స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ రూపొందించిన యుద్ధ విమానాల్లో 'తేజస్' ఒకటి. 2016లో దీన్ని వాయుసేనలోకి చేర్చారు. 2001లో తొలి టెస్ట్ ఫ్లైట్ మొదలు.. తేజస్ కూలిపోవడం ఇదే మొదటిసారి. పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో 'భారత్ శక్తి' పేరిట సైనిక విన్యాసాలు కొనసాగుతోన్న వేళ ఈ ఘటన చోటుచేసుకుంది. కూలిపోయిన యుద్ధ విమానం మంటల్లో చిక్కుకుపోవడంతో అగ్నిమాపక సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

# బైజూస్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్

దిల్లీ: ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ ఆర్థిక కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ నెల ఉద్యోగుల వేతనాలు కూడా పూర్తిగా చెల్లించలేకపోయింది. అద్దె భారం భరించలేక తాజాగా దేశవ్యాప్తంగా ఆఫీసులను సైతం ఖాళీ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. దాదాపు 15 వేల మంది ఉద్యోగులను పూర్తిగా ఇంటి నుంచి పనిచేయమని ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి బెంగళూరులోని ప్రధాన కార్యాలయం మాత్రమే పనిచేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

నిధుల కొరతతో సతమతమవుతున్న బైజూస్ గత కొన్ని నెలలగా అద్దె ఒప్పందాలను పునరుద్ధరించడం లేదని తెలుస్తోంది.

క్రమంగా ఆఫీసులన్నింటినీ ఖాళీ చేస్తూ వస్తోందని సమాచారం. ఖర్చులను తగ్గించుకోవటంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం కేటాయించిన ట్యూషన్ సెంటర్లు మాత్రం యథావిధిగా పనిచేస్తాయని వెల్లడించాయి.

గతకొన్ని నెలలుగా బైజూస్ నిధుల కొరత ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దాదాపు 1.2 బిలియన్ డాలర్ల లోన్ విషయంలో రుణదాతలతో న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. మరోవైపు కంపెనీ ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ దిగజారుతుండటంతో పలువురు ఇన్వెస్టర్లు తమ వాటాలను ఉపసంహరించుకుంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కంపెనీ బోర్డు డైరెక్టర్లుగా సీఈఓ రవీంద్రన్, ఆయన కుటుంబ సభ్యులను తొలగించేందుకు గత నెల ఈజీఎంలో మెజార్టీ వాటాదార్లు ఓటేశారు. మరోవైపు రవీంద్రన్ దేశం విడిచి వెళ్లకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆంక్షలు విధించింది.

# ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరోసారి గడువు పొడిగింపు



దిల్లీ: ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది.

ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను (మూడు నెలలకు మించని) చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.

# బూడిద లారీలను అడ్డుకున్న గ్రామస్తులు



పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం బ్రిడ్జి వద్ద గ్రామస్తులు, మహిళలు పాలవలస హిందూజా పరిశ్రమ నుంచి దేశపాత్రునిపాలెం మీదుగా వెళ్లే బూడిద లారీలను మంగళవారం అడ్డుకున్నారు. బూడిద వలన గ్రామస్తులు అనారోగ్య పాలవుతున్నారని రోడ్లు గుంతలమై పలు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని వాపోతూ నిరసన తెలియజేశారు. సంబంధించిన అధికారులు తక్షణమే గ్రామస్తుల ఆరోగ్యాలను కాపాడాలని, అలాగే రోడ్డు పక్కన ఉన్న ఇల్లు సైతం దుమ్ము , బూడిదతో పాడవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే లారీలను మరొక మార్గం వైపు మళ్లించాలని కోరుతూ ఉన్నతధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

# అత్తను హత్య చేసిన కోడలు



అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో అత్తను కోడలు హత్యచేసింది. పట్టణ సీఐ శంకరరావు కథనం ప్రకారం.. కొత్తూరు పంచాయతీ దేవీనగర్‌లో నివాసం ఉంటున్న ఈగల సింహాద్రమ్మ, సన్యాసిరావుకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు. కుమారుడు గణేష్‌కు, తుమ్మపాలకు చెందిన పూర్ణకు 2007లో ప్రేమ వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. దేవీనగర్‌లో ఉన్న ఇంట్లో అత్త సింహాద్రమ్మ, కోడలు పూర్ణ పక్కపక్కనే నివాసం ఉంటున్నారు. తరచూ అత్తా, కోడళ్ల మధ్య గొడవలు జరుగుతుండేవి. ఏడాది క్రితం కోడలు పూర్ణ అత్తను గాయపరిచింది. కుటుంబ సభ్యులు తగాదాను పరిష్కరించారు. ఇటీవల కాలంలో పూర్ణ దిశ పోలీస్‌స్టేషన్‌లో అత్త, మామలపై వరకట్న కేసు పెట్టడంతో కౌన్సెలింగ్ ఇచ్చారు. సోమవారం ఉదయం ఇంట్లోకి కోతులు వచ్చిన విషయంపై అత్తా కోడళ్ల మధ్య వివాదం చోటుచేసుకుంది. దీంతో కోడలు పూర్ణ నువ్వు పోతేనేగానీ మాకు మనఃశాంతి ఉండదంటూ సన్నికాలు రాయితో అత్త సింహాద్రమ్మ (65) తల, ముఖ భాగాల్లో తీవ్రంగా గాయపరిచింది. పూర్ణ కేకలు వేసుకుంటూ బయటకు వచ్చి పరారైంది. దీంతో స్థానికులు రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న సింహాద్రమ్మను చికిత్స నిమిత్తం అనకాపల్లిలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు. సింహాద్రమ్మ భర్త సన్యాసిరావు ఫిర్యాదు మేరకు కోడలు పూర్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. పరారీలో ఉన్న నిందితురాలు పూర్ణ కోసం గాలిస్తున్నామన్నారు.

# 16న జాతీయ లోక్ అదాలత్

యలమంచిలి-విశాఖ సమాచారమ్:ఈ నెల 16న జరగబోవు జాతీయ లోకాదాలత్ ను విజయవంతం చేయాలని,కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ తమ కేసులని త్వరితగతిన పరిష్కరించాలనిమండల న్యాయసేవాధికార సంస్థ అధికారి ఎ. సాయికుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్ లో ఉన్న రాజీ పడే సివిల్,క్రిమినల్,కుటుంబ తగాదా కేసులు,బ్యాంక్, ప్రిలి టిగేషన్, టెలిఫోన్ బకాయిలు,ఇంటి పన్నుల బకాయి కేసులు చట్ట పరిధిలో రాజీ చేసుకోవచ్చని, కోర్టులో కట్టిన కోర్టు ఫీజు తిరిగి తీసుకునే అవకాశం ఒక్క లోక్ అదాలత్ కి మాత్రమే ఉందన్నారు.కోర్టు కేసుల్లో రాజీ మార్గమే రాజ మార్గమని,దీని వలన సమయం,డబ్బు ఆదా అవుతుందన్నారు.

# రామాలయంలో విగ్రహల ఏర్పాటుకు రూ.1.50వేలు

రాంబిల్లి-విశాఖ సమాచార:మ్మండలం మామిడివాడ శివారు చిన్నకలవలపల్లిలో శ్రీశ్రీశ్రీ రామాలయంలో సీతారాముల విగ్రాహాల ఏర్పాటుకు గాను బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ భారతీయ భాగస్వామి దొరస్వామి రూ 1.50వేలు రూపాయలను విరాళంగా బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల కరుణా కటాక్షాలు కలవలపల్లి గ్రామస్తులందరిపైనా ఉండాలని, శ్రీఘ్రంగా ఆలయ నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు.భక్తితో కూడిన ఆధ్యాత్మిక శోభతో గ్రామాల్లో ఐక్యత,శాంతి వర్ధిల్లుతాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువతతో స్థానిక పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఉపాధి అవకాశాల పరంగా బ్రాండిక్స్ సంస్థ గొప్ప చేయూత ఇస్తున్నదని, అదేవిధంగా కంటి చికిత్స శిబిరాలు ఎంతగానో మేలు చేస్తున్నాయని గ్రామస్తులు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పల నరస, ఎంపీటీసీ సేనాపతి సన్యాసిరావు, బొడ్డేటి భాస్కరరావు, కలవలపల్లి మహాలక్ష్మి( చిన్నమ్మలు), కలవలపల్లి మహాలక్ష్మి నాయుడు, కలవలపల్లి సత్యనారాయణ, కలవలపల్లి కాశీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి రజని రూ.6.5కోట్లు తీసుకున్నారు: వైకాపా ఇన్‌ఛార్జ్ మల్లెల రాజేశ్



చిలకలూరిపేట: పల్నాడు జిల్లా చిలకలూరిపేట వైకాపాలో ముసలం మొదలైంది. అక్కడ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మల్లెల రాజేశ్ నాయుడును ఎన్నికల బరి నుంచి తప్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి విడదల రజని, వైకాపా అధిష్ఠానం తీరుపై రాజేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి విడదల రజని తన వద్ద డబ్బు తీసుకున్నారని ఆరోపించారు.

"మంత్రి రజని నా వద్ద రూ.6.5కోట్లు తీసుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి చెబితే రూ.3కోట్లు మాత్రమే వెనక్కి ఇప్పించారు. మిగతా డబ్బు ఇవ్వకుండా మోసం చేశారు. మర్రి రాజశేఖర్‌కు టికెట్ ఇస్తే మరో రూ.20కోట్లు ఖర్చు పెట్టుకుంటా. బయటవారికి ఇస్తే ఊరుకునేది లేదు. రజనీకి సత్తా ఉంటే చిలకలూరిపేటలో పోటీ చేయాలి" అని ఆయన సవాల్ విసిరారు.

# ఎన్నికల్లో తప్పుడు సమాచారానికి అడ్డుకట్ట వేసేందుకే గూగుల్ తో జట్టు




దిల్లీ: సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు కొన్ని చర్యలు చేపట్టింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా చూడడంతో పాటు ఏఐని వినియోగించి రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయించింది. ఎన్నికల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది.

ఓటరుగా పేరు ఎలా నమోదు చేసుకోవాలి? ఎలా ఓటు వేయాలి? వంటి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవడం కోసం ఈసీతో జట్టు కట్టినట్లు గూగుల్ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ సమాచారం లభిస్తుందని పేర్కొంది. ఏఐని వినియోగించి రూపొందించే కంటెంట్‌ను గుర్తించడం సులభతరం చేసినట్లు గూగుల్ తెలిపింది. డీప్‌ఫేక్, మార్ఫింగ్ చేసిన మీడియాను కట్టడి చేసినట్లు పేర్కొంది. యూట్యూబ్‌లోని ఏఐ ఫీచర్లతో క్రియేట్ చేసిన కంటెంట్‌కు ఇప్పటికే లేబుల్ వేయడం ప్రారంభించామని వెల్లడించింది.

గూగుల్‌కు చెందిన ఏఐ జెమినిపై విమర్శల నేపథ్యంలో గూగుల్ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గూగుల్ ఆంక్షలు విధించింది. యూట్యూబ్, గూగుల్ సెర్చ్‌లో ఎన్నికలకు సంబంధించిన వార్తలు, సమాచారం కూడా అధీకృత వేదికల నుంచే డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే తప్పుడు సమాచారం, హింసను ప్రేరేపించేవి, విద్వేష వ్యాఖ్యల విషయంలో విధానాలు రూపొందించినట్లు పేర్కొంది. పాలసీకి వ్యతిరేకంగా ఉన్న కంటెంట్‌ను తొలగించేందుకు గానూ మనుషులతో పాటు మెషిన్ లెర్నింగ్‌ను కూడా వినియోగించనున్నట్లు తెలిపింది. ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల మీదా కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది.

# అమెరికాకు 'జై' కొడుతున్న యువత



వాషింగ్టన్:తమ కలలను సాకారం చేసుకునేందుకు ఏటా లక్షల మంది భారతీయ యువత విదేశీబాట పడుతున్నారు. వీరంతా తమ ఉజ్వల భవిష్యత్తు కోసం తొలి ప్రాధాన్యంగా అమెరికానే ఎంచుకుంటున్నారు. అక్కడి ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో సీటు పొందేందుకు తల్లిదండ్రులు తమ ఆస్తులు అమ్మేందుకూ వెనుకాడటం లేదు. ఇలా అగ్రరాజ్యంలో అడుగుపెడుతోన్న వారి సంఖ్య దశాబ్దికాలంలో 8 రెట్లు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. కేవలం 2022-23 విద్యా సంవత్సరంలోనే వీరి సంఖ్య 35శాతం పెరిగింది. మరే దేశం కూడా భారతీయ విద్యార్థులను ఈ స్థాయిలో ఆకట్టుకోలేకపోతోందని ఇందుకు పలు కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌లో ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సీటు సాధించడం కంటే అమెరికాలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందడం సులువుగా మారింది. ఇక్కడి యూనివర్సిటీల్లో ప్రవేశాల ఆమోదం రేటు 0.2 శాతంగా ఉండగా.. అమెరికాలో పేరుగాంచిన హార్వర్డ్ యూనివర్సిటీ (3శాతం), మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లోనే (4శాతం) అధికంగా ఉండటం గమనార్హం. సైన్స్, మ్యాథ్స్, ఇంజనీరింగ్ విభాగాల్లో ఎక్కువమంది ఉన్నత విద్యనభ్యసిస్తుండగా.. యూజీ ప్రోగ్రామ్‌ల వైపు భారత మధ్యతరగతి యువత ఆసక్తి చూపడం క్రమంగా పెరుగుతోంది.

దాదాపు 15 లక్షల మంది భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నట్లు అంచనా. వీరిలో కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్ దేశాల వైపు అధికంగా చూస్తున్నప్పటికీ అగ్రరాజ్యంతో పోల్చితే తక్కువే. కేవలం అమెరికాలోనే ప్రస్తుతం 2,69,000 మంది చదువుతున్నారు. ఒక్క 2022-23 విద్యా సంవత్సరంలోనే ఈ సంఖ్య 35శాతం పెరగడం గమనార్హం. అమెరికా యూనివర్సిటీల్లో ఇప్పటివరకు చైనా విద్యార్థులే అధికశాతం ఉండగా.. తాజాగా భారత్ ఆ స్థానాన్ని అధిగమించేలా దూసుకెళ్తోంది. గత నాలుగేళ్లుగా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, డల్లాస్‌లలో చైనా విద్యార్థుల సంఖ్య 1200 నుంచి 400లకు పడిపోగా.. భారతీయ విద్యార్థుల సంఖ్య మాత్రం 3,000 నుంచి 4,400లకు పెరగడం స్పష్టమవుతోంది.

అంతర్జాతీయ విద్యార్థుల తాకిడి భారీగా ట్యూషన్ ఫీజులు వసూలుచేసే అమెరికా కాలేజీలకు ఆర్థిక వనరుగా మారుతోంది. దీంతో భారత్‌లోని టైర్ 2, టైర్ 3 పట్టణాలపై దృష్టి పెడుతోన్న అమెరికా విద్యాసంస్థలు.. విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ కార్యక్రమాల ద్వారా భారత్‌తో బంధాలను మరింత పెంచుకుంటున్నాయి.

# పరవాడలో ఘనంగా శ్రీ శ్రీ పరదేశిమాంబ అమ్మవారి పండుగ



**పరవాడ,(విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామ ఆరాధ్య దైవం శ్రీ శ్రీ పరదేశమాంబ అమ్మవారి పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, పైల సన్యాసిరావు మాస్టారు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బండారు రామారావు, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో సుమారు రెండువేల మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తెల్లవారుజాము 5 గంటల నుండి ఆలయ వద్దకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వద్ద ఉచిత ప్రసాదాలు,మంచినీళ్ల కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పైల సురేష్, పైల బుజ్జి, పైలా చినఅక్కునాయుడు, ఈర్ల సతీష్, పైల సతీష్, గేడ్డం సాయి, పైలా సత్యనారాయణ, పైల కృష్ణ , నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మరలా మాకెప్పుడు భోజనం పెడతారు





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిడిపి హాయాంలో పెట్టిన అన్నా క్యాంటీన్ లను మూసేసిన విషయం అందరికీ తెలిసిందే.ఇదిలా ఉంటే గత సంవత్సరం జనవరి 30న అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి,ఎన్నారైల ఆర్థిక సహాయంతో గత రెండు సంవత్సరాలుగా సహాయంతో ప్రజలు ఎక్కువగా సంచరించే చోట స్థలం ఇవ్వకపోయినా టీడీపీ కార్యాలయంకు ఎదురుగా మొబైల్ వ్యాన్ పై క్యాంటీన్ ను నిర్వహిస్తూ ప్రతీ రోజూ సుమారు 200 నుంచి 250మందికి ఆకలి తీర్చేవారు.మధ్యాహ్నం అయ్యేటప్పటికి వివిధ పనులపై యలమంచిలి వచ్చి, అధిక ధరలు చెల్లించి భోజనం చేయలేని వారు,కూలి పనులు చేసుకునే వారు, బిక్షాటకులు కూడా రూ.5లకే కడుపునిండా భోజనం చేసి చంద్రబాబు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి మరీ వెళ్లేవారు. అయితే గత కొన్ని రోజులుగా క్యాంటీన్ను మూసేసారు. ఈ విషయంపై పట్టణ టీడీపీ అధ్యక్షులు గొర్లె(నానాజీ)ని ఫోన్ లైన్ లో వివరణ కోరగా క్యాంటీన్ నిర్వహణ స్వచ్ఛంద సంస్థల ద్వారా జరిగేదని,క్యాంటీన్ నిర్వహణకి అయ్యే ఖర్చుల డబ్బుల కోసం బ్యాంకులో ఖాతా తెరవడం సాంకేతిక కారణాల వలన సాధ్యమవ్వకపోవడంతో బిల్లులు అవని కారణంగా గత కొన్ని రోజులుగా క్యాంటీన్ నిర్వహించడం లేదన్నారు.ఏది ఏమైనా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్ తిరిగి ప్రారంభించారు. ఇప్పుడు ఈ క్యాంటీన్ పలు కారణాలతో నిర్వహించకపోవడంతో అన్నార్థులు,పేదలు, భిక్షాటనం చేసుకునే వారు ఎప్పటిలాగే మరలా భోజనం గురించి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ క్యాంటీన్ తిరిగి ప్రారంభించడానికి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు కాస్త జోక్యం చేసుకోవడంతో పాటుగా,ప్రత్యేక చొరవ చూపించి(ఆర్థికంగా), మరలా అన్నా క్యాంటీన్ తెరిచేలా చర్యలు తీసుకుని అన్నార్థుల ఆకలి తీర్చాలని పలువురు కోరుతున్నారు.

# పొత్తులో పాడేరు అసెంబ్లీ బీజేపీ కి కేటాయింపు

## సామాజిక వర్గాల్లో పోటీ 3గురు - టిక్కెట్ కోసం ప్రయత్నాలు



సల్లా రామకృష్ణ - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి



కూడా కృష్ణారావు బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్



కురుసా ఉమామహేశ్వరరావు ,బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర రాజకీయాలు లో కీలక స్థానాల్లో రాజకీయాలు మలుపు తిరుగుతున్నాయి. 2024 ఎన్నికల్లో టీడీపీ పాడేరు టిక్కెట్ ఖాయమని అనుకున్న తరుణంలో పాడేరు అసెంబ్లీ బీజేపీ ఇవ్వడంతో టీడీపీ టిక్కెట్లు కోసం ప్రయత్నాలు చేసిన వారి ఆశలు అడియాశలు అయ్యాయి,బీజేపీ కి పొత్తులో టీడీపి సీటు వదులుకొని బీజేపీ కి చివరకు కేటాయింపు చెయ్యడంతో బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,బీజేపీ అభ్యర్థులుగా కురుసా ఉమామహేశ్వరరావు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, సల్లా రామకృష్ణ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కూడ కృష్ణారావు బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్, అభ్యర్థులుగా దరఖాస్తు చేసినా కురుసా ఉమామహేశ్వరరావు పేరు అధిష్టానం దృష్టిలో మొదటి వరుసలో ఉన్నారు. గత రాత్రి బీజేపీ,టీడీపీ,జనసేన అధినాయకత్వం పరిశీలినలో కురుసా ఉమామహేశ్వరరావు పేరు పార్టీలో చర్చించుకుంటున్నారు.

మొత్తం మీద టీడీపీ నాయకులు ఆశలలో నీళ్లు చల్లారు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ శ్రేణులు అయోమయంలో ఉన్నారు,కొందరు టీడీపీ నేతలు విజయవాడ బయలుదేరారు టీడీపీ అధ్యక్షుడు కు తమ గోడు వెల్లడించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది, బీజేపీ లో హుషారుఅనేది కనిపిస్తుంది కురుసా ఉమామహేశ్వరరావు దాదాపు ఖాయమని చెబుతున్నారు, లేదా ఇతరులకు ఇస్తున్నారా అనేది తెలియాలి,బీజేపీ లో సల్లా రామకృష్ణ, కుడా కృష్ణారావు కు బలమైన సామాజిక వర్గాలకు చెందిన ఒకరికి ఇస్తున్నారు అని కూడా ప్రచారం జరుగుతోంది.

# ఏపీలో మోదీ పర్యటన ఖరారు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. ఈ నెల 17న చిలకలూరిపేటలో జరిగే ఉమ్మడి బహిరంగ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు తెదేపా-జనసేన-భాజపా ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రధాని మోదీ దీనికి హాజరు కానున్నారు. ఈ మేరకు తెదేపా అధినేత చంద్రబాబుకు ప్రధాని కార్యాలయం సమాచారం పంపింది. ఈ సభ ద్వారా ఒకే వేదికపైకి మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ రానున్నారు.

పొత్తు తర్వాత నిర్వహిస్తున్న తొలి ఎన్నికల బహిరంగ సభ కావడంతో మూడు పార్టీలూ దీన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని భావిస్తున్నాయి. పెద్ద పార్టీగా తెదేపా ఎక్కువ బాధ్యత తీసుకుని, పెద్దఎత్తున విజయవంతం చేసేందుకు కార్యాచరణను రూపొందించింది. సభను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన మూడు పార్టీల ముఖ్య నేతలతో 13 కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సభ ఏర్పాట్లపై నారా లోకేశ్ నేతృత్వంలో సమీక్ష నిర్వహించారు. చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ సమీక్షకు కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు సహకరించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రానున్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియామావళి పక్కాగా పకడ్బందీగా అమలు చేస్తామని, అందుకు అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. విజయ సునీత విజ్ఞప్తి చేసారు. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణంలోనైన వచ్చే అవకాశం ఉందని, నోటిఫికేషన్ జారీ ఐన తక్షణం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాజకీయ పార్టీలకు చెందిన అంశాలు తొలగించాలని, 48 గంటల్లో పబ్లిక్ ప్రదేశాలలో, 72 గంటల్లో ప్రవేట్ ప్రదేశాలలో తొలగింపులు జరగాలని వివరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల కమిషన్ కు నివేదించి వారి ఆదేశాల మేరకు అదనపు భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మూడు నియోజకవర్గాలకు మూడు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అరకు నియోజక వర్గంలో అరకు తహసిల్దార్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాడేరు నియోజకవర్గంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రెసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, తలారిసింగి (పాడేరు) ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాటశాలలో రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఆయా కేంద్రాలలో అరకు పార్లమెంటరీ లోని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ కూడా జరుగుతుందని స్పష్టం చేసారు.

జనవరి 22 న తుది జాబితా ప్రచురణ నాటికి 7,61,255 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం జరుగుతున్న సవరణలు, కొత్తగా నమోదైన ఓటర్లు సోమవారం నాటికి ఆరు వేల వరకు పెరిగాయని, మరో 1300 ధరఖాస్తులు పెరిగే అవకాశం ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ ఫైలింగ్ లో తప్పులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పార్టీ పరంగా నామినేషన్ వేసేవారు ఫారం బి సమర్పించాలని లేకుంటే ఇండిపెండెంట్ గా పరిగణించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గుర్తులు కేటాయింపు గురించి వివరించారు.

ఈ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పి. అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ తరుపున కే. బాలకృష్ణ, డి. కళ్యాన్, బిజెపి తరుపున కే. ఆనంద రావు, ఎస్. త్రినాద్, వైఎస్ఆర్ సిపి తరుపున ఎస్. మంగ్లన్న దొర, టిడిపి తరుపున కే. కృష్ణా రావు, బీఎస్ పి తరుపున ఎస్. అప్పారావు, ఆప్ తరుపున ఎం.వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆవిర్భావ దినోత్సవం

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఏతపేటలో ఐద్వా ఆవిర్భావ దినోత్సవం ఏతపేటలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది కొత్తపేట గ్రామంలో ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘం ఏర్పడిన దగ్గర్నుంచి మహిళలు మహిళల సమస్యల మీద ఐద్వా అనేక రకాల పోరాటాలు చేసి విజయాల్ని సాధించిన ఘనత ఐద్వా ఓటు హక్కు మహిళలు పోరాటంతో సాధించారన్నారు.

మహిళల మీద పెరుగుతున్న దాడులు అరికట్టాలని, మద్యాన్ని నియంత్రించాలని, వరకట్న వేధింపులు ఆపాలని, బాలిక వివాహాలు అరికట్టాలని,ధరలు తగ్గించాలని, 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, స్త్రీ పురుషులు సమానత్వం ఉద్యోగంలో సమానంగా స్త్రీలను చూడాలంటూ అనేక రకాల సమస్యల మీద పోరాటం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం, దేవి,రాజశ్రీ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676